RNI No : TELTEL/2022/85167

పద్మక్రాంతి

(వాస్తవాలు వెలుగులోకి)

తెలుగు దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 235 రంగారెడ్డి ఎడిటర్ : గంజి వెంకటేశ్ శనివారం, ఆగష్టు 16, 2025 పేజీలు : 8 వెల: 3 రూ

Volume: 03 Issue :235 Rangareddy Editor: Ganji Venkatesh Saturday, August 16, 2025 Pages:8 Price: 3/-

పారదర్శకతతోనే అభివృద్ధి పరుగులు

- హైదరాబాద్ అభివృద్ధిలో ఎందరిదో పాత్ర
- పెట్టుబడుల కోసం తిరుగుతూ..సొంతవారిని వదులుకుంటామా
- క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్

హైదరాబాద్,ఆగస్ట్15(పద్మక్రాంతి):

ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలని, అప్పుడే అభివృద్ధి పరుగులు పెడుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి

మిగతా 3 లో

రక్షణ విషయంలో కేంద్రం కీలక నిర్ణయం

- మిషన్ సుదర్శన్ చక్రను ప్రకటన
- ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌ను దెబ్బతీసాం
- యువతకు పిఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన
- దీపావళి నుంచి జిఎస్టీ సవరణలు అమలు
- ఎర్రకోటపై జెండా ఆవిష్కరించి..ప్రసంగించిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,ఆగస్ట్15(పద్మక్రాంతి):

రక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకొంది. భారత్‌ను ఎలాంటి ముప్పు నుంచైనా రక్షించేందుకు వీలుగా మిషన్ సుదర్శన్ చక్రను ప్రధాని మోదీ ప్రకటించారు. వచ్చే పదేళ్లలో దేశీయ సాంకేతికతతో అభివృద్ధి చేయనున్న ఈ వ్యవస్థ కీలక ప్రదేశాలను కాపాడనుంది.

79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధాని..ఇటీవలి ఆపరేషన్ సిందూర్, జిఎస్టీ, యువత కోసం కొత్త పథకం వంటి అనేక విషయాలను ప్రస్తావించారు.

ఇది 140 కోట్ల మంది సంకల్ప పండగ అని, 75 ఏళ్లుగా రాజ్యాంగం మనకు మార్గదర్శనం చేస్తోందని దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. దేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ... శుక్రవారం ప్రధాని మోడి న్యూఢిల్లీలో ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. దీనికిముందుగా త్రివిధ దళాల నుంచి ప్రధాని గౌరవ వందనం స్వీకరించారు. రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పించారు. జెండా ఆవిష్కరణ అనంతరం ప్రధానమంత్రి మాట్లాడుతూ .... ఇది సమైక్య

మిగతా 3 లో

సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన

- ఆలోచనలో స్పష్టత .. అమలులో పారదర్శకత
- రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలబెట్టే లక్ష్యాంతో పరిపాలన
- అధికారం చేపట్టగానే ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం
- ప్రజలు, ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలకు పెద్దపీట
- 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం
- 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ
- తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు
- డ్రగ్స్‌పై దాడితో యువతను మత్తు నుంచి విముక్తి చేస్తున్నాం..
- గోల్కొండ కోటలో త్రివర్ణ పతకాం ఎగురేసిన సిఎం రేవంత్

హైదరాబాద్,ఆగస్ట్15(పద్మక్రాంతి):

సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన అని, దీనికి చరిత్రే సాక్ష్యం అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ.. తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్‌గా నిలబెట్టాం అని చెప్పారు. ద్విముఖ విధానంతో తమ ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. తమ ఆలోచనలో స్పష్టత ఉందని, అమలులో పారదర్శకత ఉందన్నారు. అందరినీ కలుపుకుని, అద్భుతాలు సృష్టించే సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని తాము ఎంచుకున్నాం అని సీఎం చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని సీఎం రేవంత్ ఆవిష్కరించారు. పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. అంతకుముందు అమరవీరులకు నివాళి

మిగతా 3 లో

తెలంగాణలో ఘనంగా పంద్రాగస్ట్ వేడుకలు

- రాజ్‌భవన్‌లో జెండా ఎగరేసిన గవర్నర్

హైదరాబాద్,ఆగస్ట్15(పద్మక్రాంతి):

తెలంగాణ వ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అసెంబ్లీ ప్రాంగణంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలిలో ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జాతీయ పతాకావిష్కరణ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పనులు, పథకాలను గురించి వివరించారు. హైదరాబాద్‌లో జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి జాతీయ జెండా ఎగురవేశారు. వివిధ

మిగతా 3 లో

రాహుల్‌కు కనీస అవగాహన లేదు

- ఓట్ల చోరీ జరిగితే బిజెపి సీట్లు ఎందుకు తగ్గుతాయి
- ఇండియా కూటమి సీట్లు ఎలా పెరిగాయి
- తెలంగాణ, కర్నాటకలో కాంగ్రెస్ ఎలా గెలుస్తుంది
- కేంద్రమంత్రి బండి సంజయ్ ఘాటు విమర్శలు

హైదరాబాద్,ఆగస్ట్15(పద్మక్రాంతి):

ఓట్ల చోరీకి, భాజపాకు ఏం సంబంధమని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. తాము ఓట్ల చోరీ చేస్తే తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచేదా అని నిలదీశారు. హైదరాబాద్ యూసుఫ్‌గూడలో భాజపా సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 'హర్ ఘర్ తిరంగా'ర్యాలీలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావుతో కలిసి బండి సంజయ్ పాల్గొన్నారు. ఓట్ల చోరీ జరిగితే.. ఇండి కూటమికి 230 ఎంపీ సీట్లు- వచ్చేవా? భాజపాకు 240 ఎంపీ సీట్లు- మాత్రమే ఎందుకు వస్తాయన్నారు. ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. అందుకే కాంగ్రెస్ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరిలా మారిందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. తెలంగాణలో తిరంగా ర్యాలీలు ఘనంగా నిర్వహించారని మంత్రి బండి సంజయ్ తెలిపారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారని చెప్పారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం మూర్ఖత్వంతో జెండాలు ఎగురవేయనీయ లేదని

మిగతా 3 లో

శూన్యం నుంచి సునామిని సృష్టించిన కేసీఆర్

- ఉద్యమ నిర్మాణం ఆశామాషీ వ్యవహారం కాదు
- ప్రజా యోధుడు పుస్తకావిష్కరణలో కెటిఆర్

హైదరాబాద్,ఆగస్ట్15(పద్మక్రాంతి):

శూన్యం నుంచి సునామిని సృష్టించిన నాయకుడు కేసీఆర్ అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ ప్రశంసించారు. తెలంగాణ ప్రజల మనోభావాలను భారత పార్లమెంట్‌కు చేరేలా ఉద్యమ నిర్మాణాన్ని చేయడం ఆశామాషీ వ్యవహారం కాదు. 'తల్లికి జన్మనిచ్చిన తనయుడు ఇతడు' అని గోరటి వెంకన్న కేసీఆర్‌ను ప్రశంసించడం ఏమాత్రం అతిశయోక్తి కాదు అని కేటీఆర్ అన్నారు. మహేంద్ర తోటకూరి రచించిన ప్రజా యోధుడు పుస్తకాన్ని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఆవిష్కరించి మాట్లాడారు.

2004లో భారతదేశానికి తిరిగి వచ్చి ఉద్యోగం చేస్తూనే 2006 వరకు జయశంకర్ సార్, విద్యాసాగర్ సార్, కేసీఆర్‌తో గడిపే అవకాశం దక్కింది. ఈ రెండు సంవత్సరాల కాలంలో చాలా అనుమానాలు, సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం కలిగింది. పార్టీ ఆవిర్భావానికి దారితీసిన పరిస్థితులు, చరిత్రలో జరిగిన అంశాలపై అవగాహన పెంచుకున్నాను. రాష్ట్రం సాధించిన తర్వాత ఎవరైనా ఏదైనా మాట్లాడవచ్చు, కేసీఆర్ ఏం చేశాడని కొట్టిపారేయవచ్చు. కానీ 25 ఏళ్ల కిందటి పరిస్థితి మాత్రం ఇలా లేదు. ఆ రోజు కేంద్రంలో వాజపేయి నేతృత్వంలో ఎన్డీఏ అధికారంలో ఉంది. ఎన్డీఏ కన్వీనర్‌గా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తెలంగాణ

మిగతా 2 లో

రెండేళ్ల పాలనలో అప్పులు..పన్నులు

రేవంత్ సర్కార్‌పై హరీష్ రావు విమర్శలు



సిద్దిపేట,ఆగస్ట్15(పద్మక్రాంతి):

మాజీ సిఎం కెసిఆర్ ప్రజలపై పన్నుల భారం దించితే.. సిఎం రేవంత్ రెడ్డి పెంచుతున్నారని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. రెండేళ్ల రేవంత్ పాలనలో ప్రజలపై అప్పులు, పన్నుల భారం మోపారని అన్నారు. సిద్ధిపేటలోని తన క్యాంప్ కార్యాలయం లో హరీశ్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ప్రజల పై పన్నుల భారం పై హరీష్ రావు మండిపడ్డారు. ప్రజలపై పన్నులు వేయడం లేదని శాసనసభలో చెబుతున్నారని, అసలే ఆర్థిక మాంద్యం.. వరసగా రెండో నెల డిఫ్లేషన్ లో ఉందని తెలియజేశారు. తెలంగాణలో వరసగా ఇది రెండో సారి అని విమర్శించారు. పాలనలో కాంగ్రెస్ పూర్తిగా విఫలం అయ్యిందని, రోజుకో పన్ను వేస్తూ ప్రజలకు షాక్ ఇస్తుందని మండిపడ్డారు. రెండు నెలల నుంచి ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్ మెంట్ లో రెండు వేల కోట్ల భారం పడిందని, గతంలో 100 సర్వీస్ టాక్స్ ను 200 లు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెహికిల్ సర్వీస్ టాక్స్ 400 నుంచి వన్ పర్సంటేజ్ కు పెంచారని, రోడ్ టాక్స్, మోటార్ సైకిల్ టాక్స్‌ను నాలుగైదు

మిగతా 3 లో

దొంగ ఓట్లపై రాహుల్ రాజీలేని పోరాటం

- గాంధీభవన్‌లో జెండా ఆవిష్కరణలో మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్,ఆగస్ట్15(పద్మక్రాంతి):

దొంగ ఓట్లపై రాహుల్ గాంధీ అలుపెరగని పోరాటం చేసస్తున్నారని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ- అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. సింగిల్ బెడ్ రూం ఉన్న ఇంట్లో 45 మంది ఓటర్లా? అని విస్మయం వ్యక్తం చేశారు. ఓట్ల

మిగతా 2 లో

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
తెలుగు దినపత్రిక

సంపాదకీయం

ప్రకృతి ప్రకోపానికి బలవ్వాల్సిందేనా!

క్లౌడ్ బరస్ట్ ..ఈ మధ్య కొత్తగా వింటున్నదేమీ కాదు. క్యుములో నింబస్ మేఘాలు ఉరుము ఉరిమినట్లుగా కురియడంతో ఒకేచోట కుండపోత వానగా వస్తోంది. ఉమ్మడి ఎపిలో ఈ క్యుములో నింబస్ మేఘాల వల్లనే అప్పటి సిఎం రాజశేర్ రెడ్డితో పాటు, అయన పరివారం మృత్యువాత పడింది. ఇదంతా కేవలం ప్రకృతి విధ్వంసం వల్ల జరుగుతున్న విపరిణామంగా చూడాలి. మనం నిత్యం కొండలను గుట్టలను కొట్టేస్తున్నాం. అడవులను నరికేస్తున్నాం. కాశ్మీర్ ,ఉత్తరాఖండ్, కేరళ, హిమాచల్, ఎపి, తెలంగాణ ఇలా రాష్ట్రం ఏదైనా ప్రకృతిని నాశనం చేయడం వల్లనే ఉత్పాతాలు జరుగుతున్నాయి. వాటినుంచి మనం గుణపాఠం నేర్చుకోవడం లేదు. అడ్డుకునే ప్రయత్నాలు చేయడం లేదు. ఈక్రమంలో తాజాగా జమ్మూకశ్మీర్ కొండల్లో ఆకస్మిక వరదల కారణంగా 60 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 100 మందికి గాయాల పాలయ్యారు. జమ్మూలో గురువారం మేఘ విస్ఫోటం విరుచుకుపడింది. ఫలితంగా మచైల్ మాతా దేవి దర్శనానికి వెళ్తున్న యాత్రికులు బలయ్యారు. ఒక్కసారిగా వచ్చి పడిన ఆకస్మిక వరదతో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. చాలామంది గల్లంతయ్యారు. పలు భవనాలు, దుకాణాలు తుడిచిపెట్టుకుపోయాయి. వరదల కారణంగా తీవ్ర విషాదం నెలకొనడంతో మచైల్ మాతా దేవి యాత్రను నిలిపివేశారు. ఇకపోతే ఉత్తరాఖండ్‌లో ఖీర్‌గంగా నది మెరుపు వరదతో ధరాలీ పట్టణంపై విరుచుకుపడిన తీరును కూడా చూశాం. ఎగువ ప్రాంతాల్లో జరిగిన క్లౌడ్ బరస్ట్ కారణంగా అనూహ్య స్థాయిలో భారీ వరద చోటుచేసుకుంది. వరద ధాటికి ధరాలీ పట్టణంలోని దాదాపు సగభాగం కొట్టుకుపోయింది. కొన్ని అడుగుల మేర పేరుకుపోయిన బురద తప్ప అక్కడ ఉన్నట్టి ఇళ్లు, హోటళ్లు, దుకాణాలు వంటివి ఏవీ ప్రస్తుతం కనిపించడం లేదు. వరద ధాటికి మూడు నాలుగు అంతస్తుల భవనాలు పేకమేడల్లా కూలిపోయాయని, యాత్రికుల కోసం నిర్మించిన 20-25 హోటళ్లు, పలు హోం స్టేలు ప్రస-్తుతం కనపడటం లేదని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. అధికారిక సమాచారం ప్రకారం 40 నుండి 50 ఇళ్లు కొట్టుకుపోయాయి. ఐదుగురు మరణించారు. ఉత్పాతం చోటు-చేసుకున్న సమయంలో పర్యాటకులు ఎవరైనా ధరాలీలో ఉన్నారా ఉంటే వారి పరిస్థితి ఏమిటి? అన్న దానితో పాటు-, స్థానికులందరూ క్షేమంగా ఉన్నారా అన్న అంశంపై కూడా స్పష్టత రావడం లేదు. దుర్ఘటన జరిగిన వెంటనే సమీపంలోని హర్సిల్‌లో ఉన్న సైనిక బృందాలు అక్కడికి చేరుకున్నాయి. ఆ సైనిక క్యాంపునకు చెందిన వారే 10 మంది వరద ధాటికి గల్లంతు కావడం గమనార్హం. మిగిలిన సైన్యం తమ శక్తి మేరకు సహాయ కార్యక్రమాలు చేపట్టారు. క్లౌడ్ బరస్ట్ కారణంగా రహదారులు ధ్వంసం కావడం, నిరవధికంగా కురుస్తున్న వర్షంతో హెలికాప్టర్ ప్రయాణానికి వాతావరణం అనుకూలించకపోవడం వంటి పరిస్థితులు దాపురిస్తున్నాయి. దుర్ఘటన జరిగిన తరువాత కూడా ఆ ప్రాంతంలో అధిక వర్షపాతం కురవడం కానీ, క్లౌడ్ బరస్ట్ వంటి ఉత్పాతాలు చోటు చేసుకోవడం చూస్తున్నాం. ఖీర్‌గంగ ఇలా ఉప్పొంగడం ఇదే మొదటిసారి కాదు. ఇటీవల కాలంలో 2018లో, 2021లో కూడా ఈ నదికి భారీగా వరదలు వచ్చి, తీవ్ర నష్టం వాటిల్లింది. 1835లో అతి పెద్ద వరద ఈ నదికి వచ్చినట్లు చెబుతున్నారు. ఇప్పటి మాదిరే బురద వరద అప్పుడు కూడా ధరాలీని ముంచెత్తిందని, దాంతో అప్పటి పట్టణం పూర్తిగా ధ్వంసం అయిందని చెబుతున్నారు. ఆ శిధిలాలపైన ప్రస్తుత పట్టణం నిర్మాణ మైంది. ధరాలీకి ఎగువన ఖీర్ గంగా ప్రవాహాన్ని ఆనుకుని పెద్ద గడ్డిమైదానాలు, కొండలు, పాతకాలపు హిమాని నది శిధిలాలు ఉండటంతో వరదలు వచ్చిన ప్రతిసారీ బురద వెల్లువెత్తుతోందని జిల్లా అధికార యంత్రాంగం నిర్ధారించింది. మరోవైపు అభివృద్ధి పేరుతో పెద్ద-ఎత్తున సాగుతున్న అడవుల విధ్వంసం కూడా ఉత్తరాఖండ్‌లో కొనసాగుతోంది. ఒక్క గత సంవత్సరంలోనే 998 హెక్టార్లలోని అటవీ ప్రాంతం నష్టపోయినట్లు అధికారిక నివేది వెల్లడించింది. 2021-24 మధ్య అటవీ ప్రాంతాల్లో 41 శాతం చెట్లను కోల్పోయినట్లు తాజాగా విడుదలైన ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా నివేదిక పేర్కొంది. విచ్చలవిడిగా సాగుతున్న ఈ తరహా విధ్వంసం కూడా ప్రకృతి ప్రళయాలకు కారణమౌతోంది. అదే విధంగా ఖీర్‌గంగా పొడవునా రక్షిత గోడ నిర్మించాలని స్థానిక ప్రజలు కొన్ని సంవత్స రాలుగా కోరుతున్నారు. అధికార యంత్రాంగం ఈ విషయాలపై దృష్టి సారిస్తే స్థానిక ప్రజలకు కొంత మేర ఊరట లభిస్తుంది.ఉమ్మడి ఎపిలోనూ వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వర్షం నీరు వస్తే పోయే దారులను ఆక్రమించి ఇళ్లు కట్టుకుంటున్నాం. దీంతో ఆకస్మిక వరదలు వస్తున్నాయి. మొన్నటికి మొన్న వరంగల్‌లో మరోమారు వర్షబీభత్సం సృష్టిం చింది. ఖమ్మంలో జోరుగా వర్షాలు పడుతున్నాయి. హైదరాబాద్ నగరంలో రోడ్లు చెరువులను తలపి స్తున్నాయి. చెరువులను మాయం చేసిన పాపానికి ఇలా తయ్యారయ్యింది. ఇకపోతే మూసీ ఆక్రమణల కారణంగా హైదరాబాద్‌లో మూసీ ఉధృతంగా ప్రవహించింది. పురానాపూల్ శ్మశాన వాటిక మునిగి పోయింది. గత రెండు రోజులుగా ఈ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా ఉమ్మడి ఎపిలో పలు ప్రాంతాలు మళ్లీ వరదలకు గురవుతున్నాయి. వివిధ జిల్లాల్లో చిన్నా పెద్దా జలపాతాలు పొంగి ప్రవహిస్తున్నాయి. ఇప్పుడు మనం చూస్తున్న వరదలు, వానలు సకాలంలో కురవక పోవడం, క్లౌడ్ బరస్ట్‌లు అన్నీ కూడా ప్రకృతి విధ్వంసానికి నిదర్శనాలు. పాలకులు వీటిపట్ల నిర్లక్ష్యంగా ఉంటున్నారు. ప్రజల్లో కూడా చైతన్యం రావడం లేదు. అందుకే వీటి విధ్వంసానికి మనం బలవ్వాల్సిందే.

కాశ్మీర్ క్లౌడ్ బరస్ట్ ఘటనలో 60కి చేరిన మృతులు

- మరో వందమందికి తీవ్ర గాయాలు
- కొనసాగుతున్న సహాయక చర్యలు

శ్రీనగర్,ఆగస్ట్15(పద్మక్రాంతి): జమ్మూకశ్మీర్ కొండల్లో ఆకస్మిక వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 60కి చేరుకుంది. గురువారం అమాంతంగా వరద ఉధృతి రావడంతో ప్రజలు కొట్టుకు పోయారు. ఈ ఘటనలో మరో 100 మందికి గాయాలైనట్లు- సీఎం ఒమర్ అబ్దుల్లా వెల్లడించారు. గల్లంతైన వారి కోసం రెండోరోజు ఆపరేషన్ కొనసాగుతోందన్నారు. ప్రధాని మోదీ ఫోన్ చేసి పరిస్థితుల గురించి ఆరా తీసినట్లు- చెప్పారు. అయితే, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు-భావిస్తున్నారు. జమ్మూలో గురువారం మేఘ విస్ఫోటనం విరుచుకుపడింది. ఫలితంగా మచైల్ మాతా దేవి దర్శనానికి వెళ్తున్న యాత్రికులు బలయ్యారు. ఒక్కసారిగా వచ్చి పడిన ఆకస్మిక వరదతో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. చాలామంది గల్లంతయ్యారు. పలు భవనాలు, దుకాణాలు తుడిచిపెట్టు-కుపోయాయి. వరదల కారణంగా తీవ్ర విషాదం నెలకొనడంతో మచైల్ మాతా దేవి యాత్రను నిలిపివేశారు. అయితే స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఘటనా సమయంలో అక్కడ దాదాపు 1200 మంది ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. కిశ్త్వాడ్‌లో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరం చేయడంలో భాగంగా ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అక్కడకు చేరుకున్నాయి. ప్రతికూల వాతావరణం కారణంగా హెలికాప్టర్లు వెళ్లడం లేదని అధికారులు వెల్లడించారు. దీంతో సహాయక బృందాలు రోడ్డు మార్గాన్ని ఎంచుకున్నాయన్నారు. పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్, స్థానిక స్వచ్ఛంద సంస్థలతోపాటు- దాదాపు 300 మంది సైనిక బృందం రెస్క్యూ ఆపరేషన్‌లో నిమగ్నమైంది. ఇప్పటివరకు లభ్యమైన మృతదేహాల్లో 21 మందిని గుర్తించినట్లు- అధికారులు వెల్లడించారు.

రాష్ట్రాన్ని పునర్నిర్మించాలనే ఏకైక లక్ష్యం

- ఎపికి పెట్టుబడుల వెల్లువ
- గుడ్ గవర్నెన్స్‌తో పట్టాలపైకెక్కిస్తున్నాం
- గత ప్రభుత్వం ఎపి బ్రాండ్‌ను నాశనం చేసింది
- పదిలక్షల కోట్ల అప్పులతో ఎపిని దివాళా తీయించింది
- రూ.10 వేల కోట్లతో తల్లికి వందనం' తీసుకొచ్చాం.
- 47 లక్షల మంది రైతులకు రూ.3,173 కోట్లు- అందించాం
- 40 వేల సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్
- గిరిజన గూడాలకు వేయికోట్లతో రోడ్ల అభివృద్ధి
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సిఎం చంద్రబాబు

విజయవాడ,ఆగస్ట్15(పద్మక్రాంతి): గత వైకాపా ప్రభుత్వం ఏపీ బ్రాండ్‌ను నాశనం చేసింది. వ్యవస్థను నిర్వీర్యం చేసింది. దీంతో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి పోయింది. రూ.10 లక్షల కోట్ల అప్పులు, బకాయిలతో ఆర్థిక విధ్వంసం చేశారు. ఆ ఐదేళ్లు ఎక్కడా అభివృద్ధి జరగలేదని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. కనీసం రోడ్లపై గుంతలు పూడ్చలేదు. తవ్వినకొద్దీ గత ప్రభుత్వం చేసిన అప్పులు, తప్పులు, అక్రమాలు, అవకతవకలు వెలుగుచూస్తున్నాయి. పోలవరం నిలిచిపోయింది. అవరావతి ఆగిపోయింది. పెట్టుబడులు తరలిపోయాయని అన్నారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జాతీయజెండాను ఆవిష్కరించారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ... 2014లో ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత నవ్యాంధ్రప్రదేశ్‌కు మొదటి ముఖ్యమంత్రిగా ప్రజలు తనకు అవకాశం కల్పించారని చంద్రబాబు తెలిపారు. అనుభవం, ప్రజల సహకారంతో కష్టపడి దేశంలో టాప్ 3 రాష్ట్రాల్లో ఒకటిగా ఏపీని నిలిపామన్నారు. 019లో వచ్చిన ప్రభుత్వం 5 సంవత్సరాల పాటు- రాష్ట్రాన్ని విధ్వంసం చేసింది. 2024 ఎన్నికల్లో ప్రజలు గెలవాలి, రాష్ట్రం నిలవాలి అనే ఎన్డీయే నినాదాన్ని ప్రజలు నమ్మి చరిత్రాత్మక తీర్పునిచ్చారు. నిశ్శబ్ద విప్లవాన్ని సృష్టించారు. 94 శాతం ÷-స్ట్రైక్ రేట్, 57 శాతం ఓట్ షేర్‌తో కూటమిని దీవించారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించాలనే ఏకైక లక్ష్యంతో పాలన ప్రారంభించాం. మేం అధికారాన్ని చేపట్టిన ఏడాదిలో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా, భవిష్యత్తుకు బాటలు వేసేలా పని చేశాం. తొలి సంతకం నుంచి సుపరిపాలన వైపు అడుగు వేశాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో సాగిన ఏడాది పాలన ఎంతో సంతృప్తిని ఇచ్చింది. ప్రజల మద్దతు, మా సంకల్పం, దేవుడి దయతో విధ్వంసం నుంచి వికాసం వైపు ప్రయాణం చేస్తున్నాం. నేను ఈరోజు సవినయంగా, సగర్వంగా చెబుతున్నా కూటమి ప్రభుత్వంలో సంక్షేమానికి సాటి లేదు.. అభివృద్ధికి అడ్డు లేదు.. సుపరిపాలనకు పోటీలేదు. ఇది రికార్డు.. ఇదే ఆల్-టైమ్ రికార్డు అని మరోసారి చెబుతున్నా. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం. బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి రూ.వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం అని అన్నారు. పేదల సేవలో' కార్యక్రమంలో భాగంగా 64 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందించాం. ఇంటి వద్దే పింఛన్లు పంపిణీ చేసి సంక్షేమ రాజ్యానికి కొత్త అర్థం ఇచ్చాం. పేదింటి తల్లులకు ఆర్థిక భరోసా ఇచ్చేందుకు 'తల్లికి వందనం' తీసుకొచ్చాం. రూ.10 వేల కోట్లతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నాం. అన్నదాత సుఖీభవ పథకం కింద మొత్తం రూ.7 వేలు రైతుల ఖాతాల్లో వేశాం. దీని ద్వారా 47 లక్షల మంది రైతులకు రూ.3,173 కోట్లు- అందించాం. దీపం పథకం కింద ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఇప్పటివరకు 2 కోట్ల రాయితీ సిలిండర్లు ఇచ్చాం. ఆడబిడ్డలకు 'స్త్రీశక్తి' పేరుతో ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రవేశపెడుతున్నాం. మెగా డీఎస్సీ నియామకాలను ఈ నెలాఖరుకు పూర్తిచేస్తాం. ప్రజలకు నాడు కునుకు లేకుండా చేసిన ల్యాండ్ -టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. పేద ప్రజల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీ-న్లు తిరిగి తెరిచాం. 204 అన్న క్యాంటీ-న్లలో 5.16 కోట్ల మందికి రూ.5కే కడుపు నింపుతున్నాం. ఆలయాల్లో పనిచేస్తున్న నాయీ బ్రాహ్మణుల కనీస వేతనం రూ.25 వేలకు పెంచాం. 40 వేల సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. కల్లు గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు, బార్లు కేటాయించాం. మత్స్యకారులకు వేట విరామ సమయంలో రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నాం. ఈ పథకం ద్వారా 1,29,178 మందికి రూ.259 కోట్లు- అందించాం. చేనేతకు అండగా హ్యాండ్లూమ్స్‌కు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పవర్‌లూమ్స్‌కు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. ఎస్సీ వర్గీకరణతో వారి దశాబ్దాల ఆకాంక్ష నెరవేర్చాం. అడవితల్లి బాటలో' ద్వారా రూ.1,000 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపట్టాం. మారుమూల గిరిజన ప్రాంతాలను ప్రధాన రహదారులతో అనుసంధానిస్తున్నాం. ఇమామ్‌లకు రూ.10 వేలు, మౌజన్లకు రూ.5 వేల చొప్పున గౌరవ వేతనం ఇస్తున్నాం. సోషల్ మీడియాలో మహిళలపై అసభ్యకర పోస్టులు పెడితే కఠినంగా వ్యవహరిస్తున్నాం. రాయలసీమను సస్యశ్యామలం చేయాలని నిర్ణయించాం. గోదావరి వృథా జలాలను పోలవరం నుంచి బనకచర్లకు మళ్లించాలి. సముద్రంలోకి వృథాగా పోయే నీటినే వినియోగిస్తాం. బనకచర్లతో ఏ రాష్ట్ర నీటి ప్రయోజనాలకూ నష్టం వాటిల్లదు. దీనికి ఎవరూ అభ్యంతరం చెప్పాల్సిన అవసరం లేదు. ప్రకాశం జిల్లాను కరవు నుంచి బయటపడేసే వెలిగొండకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. వచ్చే ఏడాది జులై నాటికి సాగునీరు ఇచ్చేలా ప్రాజెక్టు పనులు చేస్తున్నాం అన్నారు. పారిశ్రామికవేత్తలకు నమ్మకాన్ని కలిగించాం. రాష్ట్రానికి మళ్లీ పెట్టుబడులు వచ్చేలా కృషి చేస్తున్నాం. ఇప్పటివరకు 9 స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు సమావేశాలు నిర్వహించాం. 113 ప్రాజెక్టులకు సంబంధించి రూ.5.94 లక్షల కోట్ల పెట్టు-బడులను ఆమోదించాం. వీటి ద్వారా 5.56 లక్షల ఉద్యోగాలు వస్తాయి. గూగుల్, టీ-సీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు పెట్టు-బడులకు ముందుకొచ్చాయి. ఉచిత ఇసుక విధానం అమలు చేస్తూ భవన నిర్మాణ రంగాన్ని నిలబెట్టాం. ఇప్పటివరకు 1.5 కోట్ల మెట్రిక్ టన్నుల ఇసుక అందించాం. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టు-కుని మద్యం పాలసీ రూపొందించాం. నాణ్యమైన, బ్రాండెడ్ మద్యం విక్రయాలు జరిగేలా చూస్తున్నాం. ప్రజా పాలనలో సాంకేతికతను విస్తృతం చేశాం. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 700 పౌర సేవలు అందిస్తున్నాం. ప్రధాని మోదీ నాయకత్వంలో త్వరలోనే 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తాం. మనది డెడ్ ఎకానమీ కాదు.. గుడ్ ఎకానమీ' అని చంద్రబాబు తెలిపారు. ఇక, 2024లో ప్రజలు చారిత్రాత్మకమైన తీర్పునిచ్చారు.. నిశ్శబ్ద విప్లవాన్ని సృష్టించారు... సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం.. 5 సంతకాలతో ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజునే ప్రజా సేవలో ఉన్నాం.. సంక్షేమ రాజ్యానికి కొత్త అర్థాన్ని ఇచ్చాం అన్నారు సీఎం చంద్రబాబు.. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను గత ప్రభుత్వం 24 శాతానికి తగ్గిస్తే మేం తిరిగి 34 శాతానికి పెంచడానికి కృషి చేస్తున్నాం. బీసీల గృహ నిర్మాణానికి అదనంగా రూ.50 వేలు, బీసీల ఇళ్లపై 3 కిలోవాట్ల సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు-కు రూ.98,000 సబ్సిడీ ఇస్తున్నాం. దేవాలయాల్లో పనిచేస్తున్న నాయీ బ్రాహ్మణుల కనీస వేతనం రూ.25 వేలకు పెంచాం. దేవాలయ ట్రస్ట్ బోర్డుల్లో చోటు- కల్పించాం. 40 వేల సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. మేనిఫెస్టోలో చెప్పినట్లు- కల్లు గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు, బార్లు కేటాయించాం. మత్స్యకారులకు వేట విరామ సమయంలో రూ.20 వేలు ఆర్థిక సాయాన్ని ఇస్తున్నాం.. మత్స్యకారుల సేవలో పథకం ద్వారా 1,29,178 మందికి 259 కోట్లు- అందించాం.. చేనేతకు అండగా హ్యాండ్లూమ్స్ కి నెలకు 200 యూనిట్లు-, పవర్లూమ్స్ 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. చేనేత ఉత్పత్తులకు జీఎస్టీ 5 శాతం రీయింబర్స్మెంట్ ఇస్తున్నాం. నేతన్న భరోసా కింద చేనేత కుటు-ంబానికి ఏడాదికి రూ.25 వేలు సాయంగా ఇస్తాం. వడ్డెరలకు మైనింగ్ లీజుల్లో 10 శాతం కేటాయిస్తాం. కురబలకు, యాదవులకు సబ్సిడీలో గొర్రెలు, మేకలు, పశువులు అందించి ఉపాధి కల్పిస్తాం. ఆర్థికంగా వెనుకబడిన ఎంబీసీలకు, అన్ని వర్గాల బీసీలకు ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేసి ఆర్థికంగా పైకి తెస్తాం. . ప్రభుత్వం ఇచ్చే పథకాలతో పాటు- సంపన్నులను కూడా భాగసా-్వములు చేయడం ద్వారా పేదరికాన్ని పోగొట్టాలనే ఆశయంతో పనిచేస్తున్నాం. ఇందుకోసం పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్షిప్ కార్యక్రమాన్ని చేపట్టాం అని వెల్లడించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. మహిళలను సోషల్ మీడియాలో వేధించేవారిపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు సీఎం. రేషన్ బియ్యం రిసైక్లింగ్ మాఫియాకు అడ్డుకట్ట వేశామన్నారు.

దొంగ ఓట్లపై రాహుల్ రాజీలేని పోరాటం

మొదటి పేజీ తరువాయి

దొంగతనం జరిగిందని తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆధారాలతో నిరూపించారని ఆయన తెలిపారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం గాంధీ భవన్‌లో మహేష్ కుమార్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ బిజెపికి వ్యతిరేకంగా ఉన్న ఓట్లను పథకం ప్రకారం తొలగిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయంలో సుప్రీం కోర్టు కేంద్రానికి మొట్టికాయలు వేసిందన్నారు. మహా-రాష్ట్ర పార్లమెంటు- ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఎందుకు ఓడిపోయిందో అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. పేదలకు సన్న బియ్యం ఇవ్వడం చారిత్రాత్మకమైన నిర్ణయం అని ఆయన అన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని, దీంతో వారి కళ్ళలో కనిపిస్తున్న ఆనందం చూస్తే ఇందిరమ్మ పాలన గుర్తు వస్తున్నదని ఆయన తెలిపారు. కులగణన చేసి బిసి బిల్లు తీసుకుని రావడంతో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి బిసిల పట్ల ఉన్న చిత్తశుద్ధి స్పష్టమైందన్నారు. కాంగ్రెస్, గాంధీ కుటుంబం లేకపోతే దేశానికి స్వాతంత్యం÷-ర రావడం అంత తేలికైన పనేమి కాదన్నారు. బ్రిటిష్ పాలకుల అడుగులకు మడుగులు వత్తారని, స్వాతంత్యం÷-ర వద్దు అని అన్నారని ఆయన బిజెపి నాయకులనుద్దేశించి విమర్శించారు. స్వాతంత్య్ర సమరయోధులను ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు

శూన్యం నుంచి సునామీని సృష్టించిన కేసీఆర్

మొదటి పేజీ తరువాయి

బద్ధ వ్యతిరేకి చంద్రబాబునాయుడు ఉన్నారు. మరోవైపు తెలంగాణ దుర్భర పరిస్థితికి కారణమైన వందేళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ఉంది. ఆ రోజుల్లో కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ చాలా బలంగా ఉండేవి. అలాంటి పరిస్థితుల్లో తెలంగాణ కోసం ఒక పార్టీ పెట్టి, రాజకీయ శక్తిగా ప్రజల ఓట్లను ఆయుధంగా చేసుకొని పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లును పాస్ చేయించుకొని రాష్ట్రాన్ని సాధించుకుంటామని చెప్పడం దుస్సాహసం అని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టు, బీజేపీ వంటి జాతీయ పార్టీలు, తెలుగుదేశం, డీఎంకే వంటి ప్రాంతీయ పార్టీలు మాత్రమే ఇవాళ నిలదొక్కుకున్నాయి. కేసీఆర్ పార్టీ పెట్టినప్పుడు, ప్రపంచమంతా కుగ్రామంగా మార-ుతుంటే, సరిహద్దులు చెరిగిపోతుంటే ఇంకా ప్రాంతీయ తత్వాలు ఏమిటని విమర్శించారు. పదవి రాకపోతే తెలంగాణ నినాదాన్ని ఎత్తుకుంటారు, పదవి రాగానే ఆ జెండాను పక్కన పెడతారన్న అపనమ్మకం తెలంగాణ సమాజంలో బలంగా ఉండేది. అలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్, టీ-డీపీ, బీజేపీలను తట్టుకొని పార్టీ పెట్టి, రాజకీయ లక్ష్యాలను సాధించాలంటే ఎంత కష్టమో, గమ్యం తెలియని ప్రయాణం ఎలా ఉంటుందో ఒకసారి ఊహించుకోండి. 2001 నుంచి 2014 వరకు ఆయన పడ్డ కష్టం ముందు ఇప్పుడు మనం ఎదుర్కొంటు-న్న కష్టం ఏమాత్రం కాదు. ఎన్నో ప్రతికూల శక్తులు అడ్డంగా ఉన్నప్పుడు, దుర్మార్గమైన రాజకీయ వ్యవస్థ పార్టీని చిదిమివేయాలని చూస్తున్నప్పుడు, తెలంగాణను నడిపే సమర్థత ఉందా అని మనల్ని అవహేళన చేస్తున్నప్పుడు కేసీఆర్ ఒక్కరే తెలంగాణ కోసం నిలబడ్డారు. మన భాష, మన యాసను సినిమాల్లో జోకర్లకు, విలన్లకు మాత్రమే ఉపయోగించారు. అలాంటి పరిస్థితుల్లో తెలంగాణ కోసం కొట్లాడాలంటే తెగింపు కావాలి. కలిసి వచ్చే కాలానికి నడిచొచ్చిన కొడుకులా కేసీఆర్ తెలంగాణ కోసం ఉద్యమించారు. ఎన్నో ఎదురుదెబ్బలు తగిలినా ఏ రోజు నమ్మకాన్ని కోల్పోకుండా, ప్రజల మీదనే భారాన్ని ఉంచి, దేవుడి ఆశీర్వాదంతో తెలంగాణ ఉద్యమాన్ని కేసీఆర్ కొనసాగించారు. 'నేను ఎత్తిన జెండా దించితే రాళ్లతో కొట్టి చంపండి' అని 2001లో జరిగిన సింహగర్జనలో కేసీఆర్ ప్రజలకు చెప్పారు అని కేటీ-ఆర్ గుర్తు చేశారు. ఆరు గ్యారెంటీ-లతో హామీలు ఇచ్చి ఏ ఒక్కటీ- అమలు చేయని నేటి రాజకీయ నాయకుల మధ్య అలాంటి మాటను ఊహించలేం. కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అని చెప్పే గుండె ధైర్యం కేసీఆర్‌కు మాత్రమే ఉంది. తెలంగాణ వచ్చాక ఒక అకుంఠిత దీక్షతో రాష్ట్రాన్ని పునర్నిర్మించారు. పల్లెల్లో ఏమేమి ఉండాలో ఆలోచించిన ఒకే ఒక్క నాయకుడు భారతదేశంలో కేసీఆర్ అని గుర్తు చేశారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి)
తెలుగు దినపత్రిక

పారదర్శకతతోనే అభివృద్ధి పరుగులు

మొదటి పేజీ తరువాయి

అన్నారు. హైదరాబాద్ హైటెక్స్‌లో క్రెడాయ్ ప్రాపర్టీ షోను ఆయన ప్రారంభించారు. మూడు రోజుల పాటు– ఈ ప్రాపర్టీ షో కొనసాగనుంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. శతాబ్దాలుగా సాగిన హైదరాబాద్ అభివృద్ధిలో ఎంతో మంది పాత్ర ఉందన్నారు. పాలకులు మారినా పాలసీ పెరాలసిస్ లేకపోవడంతో అభివృద్ధి కొనసాగిందని చెప్పారు. రాష్ట్రాభివృద్ధిని పణంగా పెట్టే ఎలాంటి నిర్ణయాలను ఈ ప్రభుత్వం తీసుకోదు. పెట్టుబడులకు రక్షణ కల్పించడమే కాదు.. లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత నాది. దేశ విదేశాలు తిరుగుతూ పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తున్నాం. స్వదేశీ పెట్టుబడుల విషయంలో కొందరు అపోహలు సృష్టిస్తున్నారు. విదేశీ సంస్థలను ప్రోత్సహించిన మేము.. ఈ దేశ వాసులను ఎందుకు ప్రోత్సహించమో ఆలోచించాలని అన్నారు. నేను మధ్యతరగతి మనస్తత్వం ఉన్న వ్యక్తిగా ఆలోచిస్తాను. ప్రజల సంపద కొల్లగొట్టి విదేశాలకు తరలించి దాచుకునే ఆలోచన నాకు లేదు. గత ప్రభుత్వం అధిక వడ్డీ రేట్లకు భారీగా రుణాలు తెచ్చింది. మేం పాత రుణాలను తక్కువ వడ్డీ రేట్లకు రీషెడ్యూల్ చేయించాం. మెట్రో రైలు విస్తరణ కోసం ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నాం. మహారాష్ట్రలో 40 విమానాశ్రయాలుంటే.. మనకు ఒక్కటే ఉంది. గత ప్రభుత్వం కొత్త విమానాశ్రయాల గురించి పట్టించుకోలేదు. మేం కేంద్రాన్ని ఎన్నోసార్లు సంప్రదించి రెండు విమానాశ్రయాలు సాధించాం. త్వరలోనే వరంగల్, ఆదిలాబాద్‌కు విమానాశ్రయాలు సాధిస్తాం. రీజినల్ రింగ్‌రోడ్డు, రీజినల్ రింగ్‌రోడ్డు రైలు రింగ్ కోసం కృషి చేస్తున్నామని రేవంత్ తెలిపారు. విదేశీ సంస్థలను ప్రోత్సహించిన తాము.. ఈ దేశ, రాష్ట్ర సంస్థలను ఎందుకు ప్రోత్సహించమో ఆలోచించాలన్నారు. మిమ్మల్ని ఎందుకు వదులుకుంటాం అని, అపోహలు సృష్టించే వాళ్లతో ప్రయాణిస్తే ఇలాగే ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలని, అప్పుడే అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. పెట్టుబడులకు రక్షణ కల్పించడమే కాదు, లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత తనది అని సీఎం హామీ ఇచ్చారు. ప్రతీ వ్యక్తిని సంతోష పెట్టకపోవచ్చు. నేను మధ్యతరగతి ఆలోచన ఉన్న వాణ్ణి, ఉన్నంతలో సర్దుకుపోయే తత్వం నాది. నేను ఓపెన్ మైండ్తో ఉన్నా. నాకు 10 ఆప్షన్స్.. మీకు ఒకటే ఆప్షన్. వైఎస్ ఔటర్ వేసినప్పుడు కూడా ఆరోపణలు చేశారు, అపోహలు సృష్టించారు. ఎవరు ఏం ఆలోచన చేసినా దాని వెనక ఎవరో ఒకరు బెనిఫిట్ అవుతారు. ఫోర్త్ సిటీ– అంటే.. కొందరు ఫోర్ బ్రదర్స్ అంటున్నారు. మీరే కదా నా ఫోర్ బ్రదర్స్. మెట్రో విస్తరణ చేయకపోవడం వల్ల పదేళ్లు వెనక పడ్డం. ఢిల్లీ పోతున్నారు అని లెక్కలు వేస్తున్నారు. అనుమతులు ఇచ్చే వారు ఢిల్లీలోనే కదా ఉన్నది. సీఎంకి ఢిల్లీలో బంగ్లా ఎందుకు ఇచ్చారు. ఫార్మ్ హౌస్ లాగ వాడటానికి ఇవ్వలేదు' అని అన్నారు. కాళేశ్వరం కోసం 11.50కి వడ్డీకి అప్పులు తెచ్చారు. మనం తెస్తమా..?. కాళేశ్వరంపై తెచ్చిన అప్పులో 29 వేల కోట్ల అప్పు కట్టిన ఇప్పటి వరకు. డెట్ రిస్ట్రాక్షన్ ఇవ్వండి అని అడిగా. ప్రధాని మోదీతో మాట్లాడి 7.5 ఇంట్రెస్ట్ కి తగ్గించా. అది నా కమిట్‌మెంట్. జపాన్లో ఏ కంపెనీతో మాట్లాడినా పోర్ట్ కనెక్టివిటీ– అడుగుతున్నారు. 45 కిమీ మేర రింగ్ రోడ్డు ఉంది, 11 రేడియల్ రోడ్డులు ప్లాన్ చేస్తున్నాం. హైడ్రా ఎందుకు తెచ్చాం. చెరువులు మనమే మూసేస్తిమి. నీళ్ళు ఇంట్లకు రాకుంటే ఎటు– పోతాయి. యుద్ధం వచ్చినప్పుడు సైనికులే కాదు.. అక్కడక్కడ సామాన్యులు కూడా చనిపోతారు' అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

రక్షణ విషయంలో కేంద్రం కీలక నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

భావనతో దేశం ఉప్పొంగే సమయం అని అన్నారు. కోట్ల మంది త్యాగాలతో మనకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. 75 ఏళ్లుగా రాజ్యాంగం మనకు మార్గదర్శనం చేస్తోందని, రాజ్యాంగ నిర్మాతల సేవలు మరువలేనివి అని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ధైర్యసాహసాలు ప్రదర్శించిన వీరజవాన్లకు సెల్యూట్ చేస్తున్నామన్నారు. మన సైనికులు ఊహకందనంత దారుణంగా శత్రువులను దెబ్బతీశారని ప్రశంసించారు. పహల్గాంలో దాడి చేసిన ఉగ్రవాదులకు గట్టి గుణపాఠం చెప్పాం అని మోడీ అన్నారు. సుదర్శన చక్రం గురించి వివరిస్తూ..ప్రతి పౌరుడు దీని కింద సురక్షితంగా ఉన్నట్లు భావిస్తారని ప్రధాని భరోసా ఇచ్చారు. మహాభారతంలోని శ్రీ కృష్ణుడి స్ఫూర్తితో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో దేశంలోని కీలకమైన మౌలిక వసతులను ముప్పు నుంచి రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో సాంకేతికత అభివృద్ధి విదేశాలపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గిస్తోందన్నారు. 2008 ముంబయి దాడులు సమీకృత భద్రతా ప్రణాళిక అవసరాలను పెంచాయన్నారు. దేశంపై దాడులు జరిగినప్పుడు మాత్రమే స్పందించేలా కాకుండా.. ముందే సంసిద్ధతతో ఉండాలన్నారు. పదేళ్ల క్రితం రక్షణరంగంలో స్వయంసమృద్ధిపై మన దేశం దృష్టిపెట్టిందని.. ఇప్పుడు దాని ఫలితాలను చూస్తోందని ప్రధాని మోదీ తెలిపారు. ప్రసంగం ముగిసిన అనంతరం ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాలలను కలిశారు. సుదర్శన్ చక్రను బహుళ అంచెల భద్రతా వ్యవస్థగా భావిస్తున్నారు. అత్యాధునిక నిఘా, సైబర్, పలు కీలక ప్రదేశాల రక్షణలు ఇందులో ఉండనున్నాయి. దీనిలో ప్రభుత్వ రక్షణ పరిశోధన సంస్థలు, ప్రైవేటు– కంపెనీల భాగస్వామ్యం ఉండనుంది. ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాన్ని ముందుకుతీసుకెళ్లేలా ఇది ఉండనుంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న సైబర్, హైబ్రీడ్ యుద్ధ తంత్రాలు, వెన్నుపోటు– వ్యూహాల అమలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రధాని ప్రకటన రావడం గమనార్హం. దేశ యువత కోసం రూ.లక్ష కోట్లతో కొత్త ప్రణాళిక రూపొందించినట్లు– ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన కింద అమలుచేయనున్నామని చెప్పారు. ప్రైవేటు– కంపెనీల్లో కొత్తగా చేరే ఉద్యోగులకు ప్రభుత్వం తరఫున నెలకు రూ.15వేలు అందించనున్నట్లు– చెప్పారు. అనేక సవాళ్ల ఎదుర్కొన్న భారత్.. నేడు స్వయంసమృద్ధి దిశగా నడుస్తోంది. తిండిగింజల కోసం ఇబ్బందిపడిన దేశం.. నేడు ప్రపంచానికి ఎగుమతి చేస్తోంది. ప్రతి రంగంలోనూ స్వయంసమృద్ధి వైపు అడుగులు వేస్తోన్న భారత్, ఎన్ని ఇబ్బందులొచ్చినా వెనకడుగు వేసేదే లేదని ప్రధాని స్పష్టం చేశారు.

స్వయంసమృద్ధి అంటే డాలర్లు, పౌండ్లు కాదు. సమున్నతంగా నిలబడటం. ఎగుమతి, దిగుమతులు, ఆదాయ వ్యయాలే స్వయంసమృద్ధి కాదు. మేకిన్ ఇండియా ఏంటో ఆపరేషన్ సిందూర్ చాటి చెప్పింది. భారత్‌లో తయారీ నినాదం రక్షణరంగంలో మిషన్ మోడ్‌లో పనిచేస్తోంది. భారత్ సమున్నత శక్తిగా ఎదుగుతోంది. ఇవాళ ప్రపంచం భారత్‌ను విస్మరించలేదు. టెక్నాలజీ కోసమో, సాయం కోసమో భారత్ ప్రపంచాన్ని అర్థించట్లేదు. సెమీ కండక్టర్లు సహా అనేక విషయాల్లో సొంత కాళ్లపై నిలబడుతోంది. 50–60 ఏళ్ల క్రితమే వీటి తయారీ ఆలోచన ఉంది. త్వరలో మేడ్ ఇన్ ఇండియా చిప్‌లు మార్కెట్‌ను ముంచెత్తనున్నాయని మోదీ వివరించారు. అన్ని రంగాల్లో సంస్కరణలు తెస్తున్నాం. జీఎస్టీపై రాష్ట్రాలతో చర్చించి మార్పులు, చేర్పులు చేస్తున్నాం. దీపావళి కానుకగా జీఎస్టీలో మార్పులు తెస్తామని అన్నారు.

' భారత యువత కోసం రూ.లక్ష కోట్లతో కొత్త ప్రణాళిక తెస్తామని మోడీ తెలిపారు. దీనికి ప్రధానమంత్రి వికసిత్ భారత్ యోజన అని పేరు పెట్టినట్లు– వెల్లడించారు. జీఎస్టీపై రాష్ట్రాలతో చర్చించి మార్పులు చేర్పులు చేస్తున్నామన్నారు. ఇందులో కొత్తతరం సంస్కరణలు దీపావళి లోపు వస్తాయని, వీటిని సామాన్యులకు దీపావళి కానుకగా ఇస్తామని మోడీ అన్నారు.

మొదటి పేజీ తరువాయి

తెలంగాణలో ఘనంగా పంద్రాగస్ట్ వేడుకలు

ఎమ్మెల్యేలు, ఎంపీలు జెండా ఎగురవేశారు. వివిధ జిల్లా కార్యాలయాల ఎదుట ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు పతాకావిష్కరణ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాల ప్రాంగణాలు మువ్వన్నెల జెండాలతో మెరిసిపోయాయి. జిల్లా కేంద్రాల్లో మంత్రులు జెండా ఎగురేసి ప్రభుత్వ ప్రాధాన్యాలను వివరించారు. హైకోర్టులో చీఫ్ జస్టిస్ జెండా ఎగురేశారు. ఈకార్యక్రమానికి న్యాయవాదులు, న్యాయమూర్తులు హాజరయ్యారు.

రెండేళ్ల పాలనలో అప్పులు..పన్నులు

రెండు నెలల నుంచి పెనాల్టీల రూపంలో రెండు వేల కోట్ల భారం మోపారని ధ్వజమెత్తారు. గతంలో 7100 కోట్లు– టాక్స్ వసూలు అయితే.. ఈ ఏడాది 6900 కోట్లు– మాత్రమే వచ్చిందని చెప్పారు. ప్రజల కొనుగోలు శక్తి తగ్గిందని, బడ్జెట్ 8000 కోట్లు– అంచనా వేశారని, ఇదేలా సాధ్యం అని హరీశ్ రావు ప్రశ్నించారు. అసెంబ్లీ లో సుద్దపూస మాటలు మాట్లాడారని, వాస్తవంలో అన్ని పన్నుల పెంపు విధించారని చురకలంటించారు. పదేళ్ల బిఆర్ ఎస్ ప్రభుత్వంలో ట్రాన్స్పోర్ట్ లో టాక్స్ లు రద్దు చేశామని, పేదలకు సాయం చేశామని గుర్తు చేశారు. పేదలపై ఈ పన్నుల భారాన్ని ఈ ప్రభుత్వం తొలగించాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి తుగ్లక్ చర్యల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, తాము పన్నులు తొలగిస్తే.. తమరు పన్నులు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేనా మార్పు అని నిలదీశారు. ఆర్ అండ్ బి, పిఆర్ లో అన్యూటి మోడల్ లో రోడ్లు వేయాలని కుట్రలు చేస్తున్నారని, ప్రజలపై దొడ్డి దారిన భారం వేసి ఆ అప్పులు కడుతున్నాని, దీన్ని ఉపసంహరించుకోవాలని హరీశ్ రావు హెచ్చరించారు. పండగలు వస్తే పాపం.. పండగకు ముందు వారం, పండగ తరువాత వారం ఆర్టీసీ ఛార్జీలు డబుల్ చేస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పంచడం బందు చేసి, పెంచడం షూరు చేసిందని, మద్యం ధరలు రెండు సార్లు పెంచారని చెప్పారు. ప్రతి గ్రామానికి మద్యం షాపులు తెరుస్తున్నారని, భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీలు కూడా రేపో మాపో పెంచుతారని జోస్యం చెప్పారు. పేద ప్రజల రక్తమాంసాలు పీలుస్తారా అని ఢిల్లీకి డబ్బుల సంచులు మోయడం తప్ప ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. తమ ఆర్ఆర్ టాక్స్ వల్ల రాష్ట్రంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ తగ్గిందని హరీశ్ రావు విమర్శలు గుప్పించారు.

రాహుల్‌కు కనీస అవగాహన లేదు

మండిపడ్డారు. ప్రధాని మోదీ వచ్చిన తరువాత ప్రతి ఒక్కరూ జెండా ఎగురవేసే కార్యక్రమాన్ని చేపట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం ప్రధాని మోదీ ఆలోచన అని పేర్కొన్నారు. మోదీ పాలనకు ముందు పరిస్థితి.. ఆ తర్వాత ఏమిటనేది ప్రజలు చూస్తున్నారని చెప్పారు. అవినీతి రహిత పాలన అందిస్తున్నారంటూ ప్రధాని మోదీపై ప్రశంసల వర్షం కురిపించారు. రెండు రాజ్యాంగాలు అవసరం లేదంటూ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ పోరాటం చేశారని వివరించారు. ఓట్లు– గల్లంతు విషయంలో ఎన్నికల సంఘానికి, బీజేపీకి, ప్రధాని మోదీకి ఏం సంబంధమంటూ ఆయన ప్రశ్నించారు దీనిపై ఫిర్యాదు చేస్తే.. ఈసీ చర్యలు తీసుకుంటుందన్నారు. ఎన్నికల సంఘాన్ని తాము మేనేజ్ చేసేలా ఉంటే 240 ఎంపీ సీట్లకు ఎందుకు పరిమితమవుతామంటూ ప్రతిపక్షాలను బండి సంజయ్ సూటిగా ప్రశ్నించారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీలో ఒక్క ఇంట్లోనే 300 ఓట్లు ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ వాళ్లు 60 ఏళ్ళు దేశాన్ని దోచుకున్నారని.. దీనిపై తాము మీరు రిగ్గింగ్ చేశారని ఎప్పుడైనా అన్నామా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ వ్యవహారంతో కాంగ్రెస్ పార్టీ కుక్కలు చింపిన విస్తరి అయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీహార్‌లో మీ పార్టీని నమ్మరని.. అక్కడ గెలిచేది బీజేపీనే అంటూ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వానికి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఇక మార్వాడీలు గో బ్యాక్ అనేది కొంతమంది కమ్యునిస్టులు, కాంగ్రెస్,
బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలతో కలిసి నేతలు ఆడుతున్న నాటకమని ఆయన అభివర్ణించారు. గుజరాతీలు, మార్వాడీలు సంపద దోచుకునేందుకు రాలేదన్నారు. వారు వ్యాపారాలు చేసుకుని రాష్ట్ర సంపదను పెంచేందుకు వస్తున్నారని వివరించారు. దమ్ముంటే నగరంలో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాల గురించి మాట్లాడాలంటూ రాజకీయ పార్టీలకు ఆయన సవాల్ విసిరారు. వాళ్ళ వల్లే బాంబు పేలుళ్లు జరుగు తున్నాయని ఆరోపించారు. మైనారిటీ–లు.. అన్ని వృత్తులలోని బీసీల పొట్ట కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్వాడీలు ఎవరి ఉత్పత్తులు దోచుకోవడం లేదని పేర్కొన్నారు. ఇది ఒక కుట్ర అని ఆయన అన్నారు. హిందూ సమాజం జాగృతం అవుతుందని.. ఆ క్రమంలో రోహింగ్యాలు గో బ్యాక్ అని తాము అంటామని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.

సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన

మొదటి పేజీ తరువాయి

దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..దేశ స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలు త్యాగం చేసిన మహనీయులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది. అహింసే అస్త్రంగా మహా సంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసింది. మహాత్ముడి సారథ్యంలో బయట శత్రువులైన బ్రిటీషర్లపై యుద్ధం గెలిచాం. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సారథ్యంలో ప్రజాస్వామ్య పాలనకు పునాదులు వేసుకున్నాం. ఆనాడు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చేసిన ప్రసంగం కోట్ల మంది భారతీయులను ఐక్యం చేసి, లక్ష్యం వైపు నడిచేలా చేసింది. కేవలం ప్రసంగాలు ఇవ్వడంతోనే సరిపెట్టలేదు, ఆ దిశగా కార్యాచరణ తీసుకుని దేశ పురోగతికి బలమైన పునాదులు వేశారు. దృఢమైన ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద, గణతంత్ర దేశంగా భారత్‌ను నిలబెట్టడంలో గొప్ప రాజనీతిజ్ఞత ప్రదర్శించారు. పంచవర్ష ప్రణాళికల ద్వారా వ్యవసాయ, పారిశ్రామిక, వైజ్ఞానిక, సాంకేతిక రంగాల్లో దేశాన్ని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దారు. ఆ నాటి స్ఫూర్తిని, ఆ మహనీయుల వారసత్వాన్ని కొనసాగిస్తూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచంలోనే అగ్రభాగాన నిలబెట్టే లక్ష్యాలతో మేం పరిపాలన సాగిస్తున్నాం. స్వాతంత్ర్యం సిద్ధించే సమయానికి దేశం అల్లకల్లోల పరిస్థితుల్లో ఉంది. శూన్యం నుండి మన ప్రయాణం మొదలైంది. శిఖరాలే లక్ష్యంగా సంకల్పం తీసుకుని మన పెద్దలు ఈ దేశాన్ని ముందుకు నడిపించారు. ఈ రోజు మనం చూస్తున్న ఆధునిక భారతం ఐదేళ్లలోనో, పదేళ్లలోనో సాధించిన విజయం కాదు. దీని వెనుక 79 ఏళ్ల కఠోర శ్రమ ఉంది. ఎందరో గొప్ప నాయకుల త్యాగం, చెమట, రక్తం ఉంది. ఈ సుదీర్ఘ ప్రస్థానం తర్వాతే నేడు మనం ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తున్నాం. వారు అందించిన ఈ ఘనమైన వారసత్వాన్ని విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లడం మన ముందున్న కర్తవ్యం. ఆ బాధ్యత నిర్వర్తించడంలో నేను సదా సిద్ధంగా ఉంటాను. ఆ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని సీఎం రేవంత్ చెప్పారు. 2023 డిసెంబర్ 7న మేము బాధ్యతలు స్వీకరించగానే రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం. ప్రజలు, ఉద్యమకారులు, అమ– తీసుకున్నాం. రైతులు, మహిళలు, యువత భవితకు పెద్దపీట వేశాం. సామాజిక తెలంగాణ ఆవిష్కరణకు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నాం. కుల గణనతో బలహీనవర్గాల వందేళ్ల కలను నిజం చేశాం. ఎస్సీ వర్గీకరణతో దశాబ్దాల నిరీక్షణకు తెరదించాం. ఇవి గొప్ప నిర్ణయాలు మాత్రమే కాదు.. అత్యంత సాహసోపేత నిర్ణయాలు కూడా. ఒక వైపు ప్రపంచ నగరాలతో పోటీ–పడే లక్ష్యాలు నిర్దేశించుకున్నాం. మరో వైపు పేదల ఆకాంక్షలు తీర్చే సంక్షేమ ఫలాలు అందిస్తున్నాం. ద్విముఖ విధానంతో మా ప్రభుత్వం పాలన సాగిస్తోంది. మా ఆలోచనలో స్పష్టత ఉంది, అమలులో పారదర్శకత ఉంది. అందరినీ కలుపుకుని, అద్భుతాలు సృష్టించే సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని మేం ఎంచుకున్నాం. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్ గా నిలబెట్టాం. సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన, దీనికి చరిత్రే సాక్ష్యం. 70 ఏళ్లుగా పీడీఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తోంది. అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించింది. 13 వేల కోట్ల రూపాయల వ్యయంతో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం. ఈ రోజు ధనికులతో సమానంగా పేదవారు సన్న బియ్యంతో భోజనం చేస్తున్నారు. ఇది కేవలం ఆకలి తీర్చే పథకం కాదు.. ఆత్మగౌరవాన్ని చాటి చెప్పే పథకం. ఈ పథకం అమలు తీరును నేను స్వయంగా పర్యవేక్షించా. ఆ రోజు వారి కళ్లలో కనిపించిన ఆనందం, ఆత్మగౌరవం నాకు శాశ్వతంగా గుర్తుంటుంది. రేషన్ కార్డు ప్రజల ఆత్మగౌరవానికి మరో ప్రతీక. ఒక భరోసా.. భావోద్వేగం. ఆ భరోసా కోసం రాష్ట్ర ప్రజలు పదేళ్లు కళ్లు కాయలు కాచేలా ఎదురు చూశారు. ప్రజా ప్రభుత్వం వచ్చాకే ఆ ఎదురుచూపులకు పరిష్కారం లభించింది. ఈ ఏడాది జూలై 14 నుంచి రాష్ట్రం వ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించాం. పదేళ్ల తర్వాత చేతిలో రేషన్ కార్డుతో రేషన్ షాపుల వద్ద సందడి కనిపిస్తోంది. పాడుబడి, మూతబడిన రేషన్ షాపుల తలుపులు మళ్లీ తెరుచుకున్నాయి. పేదవాడి ఆశలు, ఆకలి తీర్చే భరోసా కేంద్రంగా నేడు గ్రామాల్లో రేషన్ షాపు పూర్వ వైభవాన్ని సంతరించుకుంది. ఇది మేం తెచ్చిన మార్పు' అని వేదికగా రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని మేం మాట ఇచ్చాం. గత ఏడాది ఇదే ఆగస్టు 15న రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలోని 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసి కొత్త చరిత్ర రాశాం. ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా, గత పాలకుల పాపాలు శాపాలై వెంటాడుతున్నా.. రైతుల విషయంలో రాజీ పడలేదు. తెలంగాణ రైతును రుణ విముక్తి చేసి, దేశంలో అత్యధిక పంట పండించే దిశగా ప్రోత్సహించాం. ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయం ప్రకటించాం. కేవలం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు– రైతుల ఖాతాల్లో వేశాం. రాష్ట్రంలోని 70 లక్షల 11 వేల 184 మంది రైతులకు ఈ సాయం అందించాం. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 1.2 లక్షల మంది రైతులకు కూడా పెట్టు–బడి సాయం అందించాం. పండించిన పంటను కొనుగోలు చేస్తూ మేం ఉన్నామన్న భరోసా ఇస్తున్నాం. 7,178 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు– చేసి చివరి గింజ వరకు ధాన్యం కొన్నాం. సన్నాలకు
క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తున్నాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. వ్యవసాయానికి ఉచిత విద్యుత్లో భాగంగా 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. దీని కోసం రూ.16,691 కోట్ల సబ్సిడీని విద్యుత్తు సంస్థలకు చెల్లిస్తున్నాం. ఇది రైతుల పట్ల, వ్యవసాయం పట్ల మాకున్న చిత్తశుద్ధి. మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యవసాయ చరిత్రను తిరగ రాశాం. అన్నదాతల సంక్షేమానికి రూ.1 లక్ష 13 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేశాం. తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. దీనికి రూ.22,500 కోట్లు– వెచ్చిస్తున్నాం. రాష్ట్రంలోని నాలుగు ఐటీ–డీఏ ప్రాంతాల్లో 22,016 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. సామాజిక న్యాయం కాంగ్రెస్ డీఎన్ఏలోనే ఉంది. స్థానిక సంస్థలలో, విద్యా, ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లులను శాసనసభలో ఆమోదించుకున్నాం. 50 రోజుల పాటు– సమగ్ర కులగణనను యజ్ఞంలా చేపట్టాం. దీని ఆధారంగా వారికి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయించాం. రాష్ట్ర శాసన వ్యవస్థ ఆమోదించిన ఈ బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్ల అమలుకు సహకరించాలని కేంద్రానికి పంపాం. మనం పంపిన బిల్లులపై సత్వరం నిర్ణయం చేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా మరోసారి డిమాండ్ చేస్తున్నాం. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ. సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా రాష్ట్రంలోని ఎస్సీల్లో ఉన్న 59 ఉప కులాలను మూడు గ్రూపులుగా విభజించాం. ప్రతి ఏటా ఫిబ్రవరి 4ను 'తెలంగాణ సోషల్ జస్టిస్ డే' గా జరుపుకోవాలని నిర్ణయించాం. మసకబారిన ఆరోగ్య శ్రీ పథకానికి పూర్వవైభవం తెచ్చాం. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆరోగ్య శ్రీ పరిధిని రూ.5 నుండి 10 లక్షలకు పెంచాం. 27 ఎకరాల విస్తీర్ణంలో 2,700 కోట్ల రూపాయల వ్యయంతో నయా ఉస్మానియా ఆస్పత్రి భవన సముదాయాన్ని నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో అనేక చోట్ల వైద్య విద్యా కళాశాలలు నిర్మిస్తున్నాం. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైద్యారోగ్య రంగంపై 16 వేల 521 కోట్ల రూపాయలు వ్యయం చేశాం. మహిళా ఉన్నతి–తెలంగాణ ప్రగతి అనే నినాదంతో కోటి మంది ఆడబిడ్డలను కోటీ–శ్వరులను చేయాలన్న లక్ష్యంతో మేం పని చేస్తున్నాం. బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకం కింద ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించాం. ఈ పథకం కింద ఆడబిడ్డలకు రూ.6790 కోట్లు– ఆదా అయ్యింది. ఇటీ–వలే 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటడం మా విజయాలలో మరో మైలురాయి. రాష్ట్రంలో ఆడబిడ్డల సంక్షేమం, అభివృద్ధి కోసం మా ప్రభుత్వం మొత్తంగా 46,689 కోట్లు– సమకూర్చింది. యువత తెలంగాణ శక్తికి ప్రతీక. గడచిన పదేళ్లలో యువతను మత్తుకు బానిసలను చేసే కుట్ర జరిగింది. ఆ కుట్రను మేం ఛేదించాం. ఇవ్వాళ తెలంగాణలో డ్రగ్స్ అనే మాట వినబడటానికి వీలు లేకుండా కఠినంగా వ్యవహరిస్తున్నాం. 20 నెలల కాలంలో దాదాపు 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం' అని సీఎం చెప్పుకొచ్చారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

పీర్జాదిగూడ 24వ డివిజన్లో ఘనంగా "79వ,స్వాతంత్ర దినోత్సవ వేడుకలు"

- వివిధ కాలనీలలో జాతీయ జెండాను ఆవిష్కరించిన మాజీ కార్పొరేటర్ అనంతరెడ్డి

మేడిపల్లి,ఆగస్టు15,పద్మక్రాంతి:

పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 24వ డివిజన్లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ముఖ్యఅతిథిగా స్థానిక మాజీ కార్పొరేటర్ యంపల్ల అనంతరెడ్డి పాల్గొని మారుతి నగర్ కాలనీ,ఓం విహార్ కాలనీ,శ్రీ సాయి నగర్ కాలనీ, ప్రజ్వల హాస్పిటల్,మైనారిటీ హాస్టల్ తదితర ప్రాంతాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమర-యోధుల సేవలను స్వారించుకుని,మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో 24వ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల అధ్యక్ష,కార్యదర్శులు,కాలనీ అసోసియేషన్ సభ్యులు,డివిజన్ నాయకులు,కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పీర్జాదిగూడలో మున్సిపల్ కార్యాలయంలో "స్వాతంత్ర దినోత్సవ వేడుకలు"

- జాతీయ జెండాను ఆవిష్కరించిన కమిషనర్ త్రిలేశ్వరరావు
- కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ప్రజాప్రతినిధులు,పలు పార్టీల నేతలు

మేడిపల్లి,ఆగస్టు 15,పద్మక్రాంతి:

పిర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ముఖ్యఅతిథిగా కమిషనర్ త్రిలేశ్వరరావు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమ-రయోధుల సేవలను స్వారించుకుని,మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి,మాజీ కార్పొరేటర్లు,మాజీ కో ఆప్షన్ సభ్యులు,వివిధ పార్టీల నాయకులు,కాలనీల అధ్యక్ష,కార్యదర్శులు,కాలనీ అసోసియేషన్ సభ్యులు,డివిజన్ నాయకులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఇస్నాపూర్ కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రిటైర్డ్ ఆర్మీ అధికారి కే. సత్యనారాయణ..
- మహనీయుల త్యాగ ఫలమే స్వాతంత్రం.

పటాన్చెరు, ఆగస్టు15,(పద్మక్రాంతి):

79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఇస్నాపూర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో మా తుఝే సలాం అంటూ ఘనంగా మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో భాగంగా మద్రాసు ఇంజనీరింగ్ గ్రూప్ రిటైర్డ్ ఆర్మీ అధికారైన కే సత్యనారాయణ పాల్గొన్నారు. ఇందులో భాగంగా రిటైర్డ్ ఆర్మీ అధికారైన సత్యనారాయణ మాట్లాడుతూ దేశ విముక్తి కోసం ఎందరో మహనీయుల త్యాగఫలమే స్వతంత్ర దినోత్సవం అంటూ, విద్యార్థులకు తెలియచెప్పారు. అలాగే బ్రిటిష్ వారు భారతదేశానికి వ్యాపార నిమిత్తం వచ్చి ఇక్కడి సంపాదన దోచుకున్నారు. వారి పాలనకు వ్యతిరేకంగా దేశంలో అనేక పోరాటాలు చేసి ఎంతో మంది దేశ నాయకులు ప్రాణాలను అర్పించారని వారిని ఎప్పుడూ మర్చిపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు భరతమాత వేషధారణలో అలాగే దేశానికి వెన్నెముక లాంటి ఆర్మీ మహనీయుల వేషధారణలో చురుగ్గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిహెచ్.రాజేష్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బోడుప్పల్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో "స్వాతంత్ర్య దినోత్సవం"

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంద సంజీవరెడ్డి

మేడిపల్లి,ఆగస్టు 15,పద్మక్రాంతి:

79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జనరల్ సెక్రటరీ మీసాల కృష్ణ,పార్టీ నాయకులు రాంచేందర్ రెడ్డి,శ్రీధర్ గౌడ్,నాగేశ్వర్ గౌడ్,శ్రీహరి గౌడ్,కె నర్సింహా,విశ్వనాథ్,రసాల మహేష్ యాదవ్,శత్రుజ్ఞ,ఉప్పరి విజయ్, వినయ్, చంటి శ్రీను,మనోహర్ రెడ్డి, కీర్తన్ రెడ్డి,పార్టీ నాయకులు,ఉద్యమ నాయకులు,పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సంగారెడ్డి జిల్లాలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

పద్మక్రాంతి, ఆగష్టు 15, (సంగారెడ్డి జిల్లా ప్రతినిధి):

79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో శుక్రవారం నిర్వహించిన వేడుకలు, దేశభక్తి ఉత్సాహంతో, వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రగతి నివేదికను ప్రజలకు చదివి వినిపించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, జిల్లా పంచాయతీ రాజ్, విద్యా శాఖ, వ్యవసాయ శాఖ , డిఆర్డిఓ, ఆరోగ్య సంబంధిత పథకాలు, పోలీస్ శాఖ, మున్సిపల్, రెవిన్యూ శాఖల శకటాల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉత్తమ సేవలందించిన వివిధ శాఖల ఉద్యోగులకు మంత్రి ప్రశంస పత్రాలను అందజేశారు. పోలీస్ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, గ్రామీణ అభివృద్ధి సంస్థ, ఉద్యాన పట్టు పరిశ్రమల శాఖ, మిషన్ భగీరథ, మెప్మా, పశుసంవర్ధక శాఖ, మత్స్యశాఖ ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలను మంత్రి, టిజిఐఐసి చైర్ పర్సన్, జిల్లా కలెక్టర్ సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖ సంచార విజ్ఞాన ప్రయోగశాల వాహనాన్ని మంత్రి ప్రారంభించారు. అలాగే హోమ్ అఫైర్స్ విభాగం మొబైల్ ఫోరెన్సిక్స్ వ్యాన్, క్లూస్ టీమ్ వాహనాన్ని కూడా ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో టిజిఐఐసి చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హా-రతి, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బోడుప్పల్ 5వ డివిజన్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సింగిరెడ్డి పద్మారెడ్డి

మేడిపల్లి,ఆగస్టు 15,పద్మక్రాంతి:

79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా బోడుప్పల్ 5వ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి డివిజన్ పరిధిలోని ఎన్ఐఎన్ కాలనీ చౌరస్తా,ఫిష్ బిల్డింగ్ చౌరస్తా,ఐఐసిటి కమ్యూనిటీ హాల్,ఉప్పల్ బిల్డర్ అసోసియేషన్ కార్యాలయం,యూరో కిడ్స్ పాఠశాలలో ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు వివిధ కాలనీల అధ్యక్ష,కార్యదర్శులు,కమిటీ సభ్యులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చెంగిచెర్లలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- జాతీయ జండా ఆవిష్కరించిన మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవిగౌడ్

మేడిపల్లి,ఆగస్టు 15,పద్మక్రాంతి:

బోడుప్పల్ 2వ డివిజన్ చెంగిచెర్లలోని ప్రభుత్వం జిల్లా పరిషత్ పాఠశాల,వివిధ ప్రైవేట్ పాఠశాలలు, వివిధ కాలనీలలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవిగౌడ్ పాల్గొని జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధుల పోరాటం,ప్రాణ త్యాగాల వల్ల మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని వారిని అనునిత్యం స్మరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు,వివిధ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు,పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థులు కాలనీవాసులు,తదితరులు పాల్గొన్నారు.

పీర్జాదిగూడ 2వ డివిజన్లో ఘనంగా "స్వాతంత్ర దినోత్సవ వేడుకలు"

జాతీయ జెండాను ఆవిష్కరించిన మాజీ కార్పొరేటర్ సుభాష్ నాయక్

మేడిపల్లి,ఆగస్టు 15,పద్మక్రాంతి:

పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ముఖ్యఅతిథిగా స్థానిక మాజీ కార్పొరేటర్ కేతావత్ సుభాష్ నాయక్ పాల్గొని ఈస్ట్ శ్రీ సాయి నగర్ కాలనీ, పంచవటి కాలనీ రోడ్ నెంబర్ 01, సుదర్శన్ నగర్ కాలనీ రోడ్ నెంబర్ 05,సూర్యోదయనగర్ కాలనీ పార్కు, ధరణి కాలనీ పార్కు,బాపూజీ నగర్ కాలనీ,అమ్మ ఒడి అనాధాశ్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల సేవలను స్వారించుకుని,మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో 2వ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల అధ్యక్ష,కార్యదర్శులు,కాలనీ అసోసియేషన్ సభ్యులు,డివిజన్ నాయకులు,కాలనీవాసులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ సంబరాలు

పద్మక్రాంతి, ఆగస్ట్ 15, (సంగారెడ్డి జిల్లా ప్రతినిధి):

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్ తోపాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చేర్యాల ఆంజనేయులు, కూన సంతోష్ జార్జి, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే.

కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఆగస్టు 15,(పద్మక్రాంతి ప్రతినిధి):

భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం పురస్కరించుకుని, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి పాల్గొన్నారు.మొదటగా, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, త్రివర్ణ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

అనంతరం, బిఅర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ లో పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించి, రాష్ట్ర ప్రభుత్వం చేయవలసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు.అనంతరం రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ,ఎమ్మెల్యే కోవ లక్ష్మి నివాసానికి వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే ,బిఅర్ఎస్ రాష్ట్ర నాయకురాలు మర్సకోల సరస్వతి ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు ప ఘన స్వాగతం పలికారు. ఈ వేడుకల్లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. జిల్లా అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలను వివరించారు.

ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

రామకృష్ణాపూర్ ఆగస్టు 15 (పద్మక్రాంతి):

రామకృష్ణాపూర్ పట్టణంలోని క్యాతనపల్లి మున్సిపాలిటీ సూపర్ బజార్ ఏరియాలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ చెన్నూరు నియోజకవర్గ ఇన్చార్జి రాజా రమేష్,పట్టణ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్ లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రామిడి కుమార్, ఆసాల రాజన్న, మాజీ కౌన్సిలర్లు పోగుల మల్లయ్య, రేవెల్లి ఓదెలు,అలుగుల శ్రీలత, పారుపల్లి తిరుపతి, జక్కనబోయిన కుమార్, నందిపేట సదానందం,మూర్తి,చంద్రమొగిలి,పిల్లి సతీష్, యూత్ నాయకులు లక్ష్మీకాంత్, చంద్ర కిరణ్, కొండ కుమార్, గోనె రాజేందర్, సురేష్, సాయి కుమార్, కలీం, రవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తలారి మల్లేష్ జన్మదిన వేడుకలు

పద్మక్రాంతి, ఆగస్టు15(యాచారం):

గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముదిరాజ్ మహాసభ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు తలారి మల్లేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యాచారం మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నీలం శ్రీకాంత్ ముదిరాజ్ పాల్గొని,శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమం లో రంగారెడ్డి జిల్లా ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు కాకి నరసింహ ముదిరాజు ,ఫ్యూచర్ సిటీ బేకర్ కంచ మాజీ డిప్యూటీ సర్పంచ్ జరుపుల రూప్ల నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మైసమ్మ దేవాలయ 11వ వార్షికోత్సవాలు.

పద్మక్రాంతి, ఆగస్టు 15, (కల్వకుర్తి ప్రతినిధి:

కల్వకుర్తి పట్టణంలోని గాంధీనగర్ మైసమ్మ దేవాలయం 11వ వార్షికోత్సవ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలలో భాగంగా లక్ష్మీ గణపతి హెూమం, అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమాల్లో జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, మాజీ మున్సిపల్ చైర్మన్ లు ఎడ్మ సత్యం. శ్రీశైలం, స్థానిక ఎస్సై. మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని సనాతన ధర్మంలో ప్రతి ఒక్కరూ పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, మెకానిక్ రాములు, శ్రీకాంత్, లక్ష్మీనరసింహ, మధుసూదన్ రెడ్డి, రవి గౌడ్, నరసింహ, రాఘవేందర్ గౌడ్, రాంభూపాల్ రెడ్డి, కృష్ణ గౌడ్, శేఖర్ రెడ్డి, బాబీ దేవ్ తదితరులు ఉన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఆగస్టు 15,(పద్మక్రాంతి ప్రతినిధి):

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఆసిఫాబాద్ శాసనసభ్యురాలు కోవ లక్ష్మి మరియు రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ హాజరయ్యారు.

కలెక్టరేట్ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో జరిగింది.

ముఖ్య అతిథులు శ కోవ లక్ష్మి , బండ ప్రకాష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయ గీతం ఆలపిస్తున్న సమయంలో పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం, పోలీసులచే గౌరవ వందనం స్వీకరించిన కోవ లక్ష్మి స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.

సాంస్కృతిక ప్రదర్శనలు జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా అద్భుతమైన సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. వారి ఆట, పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ ప్రదర్శనలు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు మరింత శోభను తీసుకొచ్చాయి.

ఈ ముఖ్యమైన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, జిల్లా ఎస్పీ క్రాంతి లాల్ పాటిల్, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, డిఎఫ్ఓ నిరాజ్ కుమార్, సిర్పూర్ కాగజ్ నగర్ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు తో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దేశభక్తిని చాటిచెప్పే నూతన గీతం ఆవిష్కరణ:
'సదా అఖండ్ రహే మేరా భారత్'

పద్మక్రాంతి, ఆగస్ట్ 15,(కూకట్ పల్లి, ప్రతినిధి)

దేశ ప్రజల్లో జాతీయ స్ఫూర్తిని, ఐక్యతను పెంపొందించే లక్ష్యంతో 'సదా అఖండ్ రహే మేరా భారత్' అనే శక్తివంతమైన దేశభక్తి గీతం ఈ రోజు ఆవిష్కరించబడింది. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై గీతాన్ని విడుదల చేశారు.

ఈ గీతాన్ని డాక్టర్ నాగార్జున ఎన్.వి.వి, డాక్టర్ తుంపాల వెంకటేశ్వర రావు సంయుక్తంగా రచించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నాగార్జున, ఉపాధ్యక్షుడు డాక్టర్ టి.వి.రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ప్రేమ్ కుమార్, ఉపాధ్యక్షుడు పి. సుదర్శన్ కూడా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ, "ఐక్యత, త్యాగం, జాతీయ స్ఫూర్తి" వంటి ఆదర్శాలను చాటిచెప్పే ఈ గీతాన్ని రచించినందుకు రచయితలను ప్రశంసించారు. ఈ గీతం దేశ స్ఫూర్తికి నివాళి అని, యువతలో దేశభక్తిని పెంపొందించడానికి ఇది ఒక మంచి ప్రయత్నమని ఆయన పేర్కొన్నారు.

ప్రభావవంతమైన సాహిత్యం, స్ఫూర్తిదాయకమైన సంగీతంతో కూడిన ఈ గీతం యువతతో సహా అందరినీ ఆకట్టుకుని మాతృభూమిపై ప్రేమను పెంచుతుందని నిర్వాహకులు తెలిపారు. 'సదా అఖండ్ రహే మేరా భారత్' గీతం ఇప్పుడు అన్ని ప్రధాన మ్యూజిక్, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో అందుబాటులో ఉంది. దేశ ప్రజలందరూ ఈ గీతాన్ని విని, ఐక్యత సందేశాన్ని అందరికీ పంచాలని కోరారు.

చిల్కానగర్లో "శ్రీకాంత్ చారి" జయంతి వేడుకలు

- పూలమాల వేసి నివాళులు అర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- తెలంగాణ మలిదశ ఉద్యమ కెరటం కేసోజు శ్రీకాంతాచారి
- ఉద్యమకారుడు,పిట్టల నరేష్ ముదిరాజ్

ఉప్పల్,ఆగస్టు 15,పద్మక్రాంతి:

తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్టల నరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో తెలంగాణ మలిదశ ఉద్యమంలో స్వరాష్ట్ర సాధనలో భాగంగా అమరుడైన కాసోజు శ్రీకాంత చారీ జయంతి కార్యక్రమాన్ని చిలక నగర్ చౌరస్తాలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలసి శ్రీకాంత్ చారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, ఉద్యమకారులు,మహిళానాయకులు, యువజన నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు అవార్డులు

పద్మక్రాంతి, ఆగస్టు 15(యాచారం):

79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం రంగారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి సలహా దారులు వేం నరేందర్ రెడ్డి,ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి,కార్పొరేషన్ చైర్మన్ లు, మల్ రెడ్డి రాంరెడ్డి,చల్లా నర్సింహా రెడ్డి చేతుల మీదుగా యాచారం మండల ఎంపీఓ శ్రీలత ,నంది వనపర్తి సెక్రెటరీ శ్రీనివాస్ ఉత్తమ అవార్డులు అందుకున్నారు.

మార్చాల బీసీ కమిటీ అధ్యక్షుడిగా పల్స కాశీ గౌడ్..

పద్మక్రాంతి, ఆగస్టు 15, కల్వకుర్తి ప్రతినిధి):

కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో బిసి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా గుండెమోని లక్ష్మయ్య, అధ్యక్షులుగా పల్స కాశీ గౌడ్, ముఖ్య కార్యదర్శి గా గుండెమోని పాండు ముదిరాజ్, కోశాధికారిగా తాండ్ర తిరుపతి, ఉపాధ్యక్షులుగా గౌసుద్దీన్, మార్చల శ్రీనివాసులు, పల్స శ్రీకాంత్ గౌడ్,నాకినమోని శ్రీకాంత్ ముదిరాజ్,అవ్వారి మహేష్,కుమ్మరి రామకృష్ణ,మాయని రాజశేఖర్,గుత్తి పరమేష్,రాచకొండ నరేష్ లను ఎన్నుకోవడం జరిగింది.విద్య,ఉద్యోగ,ఆర్థిక,సామాజిక,రాజకీయ లలో బిసి లకు తగిన ప్రాధాన్యత 42% రిజర్వేషన్స్ అమలు కోసం బిసి గళాన్ని వినిపించటం వారి ఆత్మ గౌరవ్వాన్ని అన్నీ రంగాల్లో ముందు తీసుకువెళ్ళటం,గ్రామంలో ని బిసి కుటుంబాలకు విద్య,ఆర్థిక అంశాల్లో చేయూత ఇవ్వటం కోసం నూతన కమిటీ బిసి కమిటీ తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో కడల మల్లేష్.ఎ.సురేష్.పల్స నరేష్ గౌడ్ ఎండి.నిజముద్దీన్.బాలకిష్టి గౌడ్.జే.వెంకటయ్య వి.ఆంజనేయులు.డి.రవి.జి సాయిరాం.ఆవ రవి.ఎ.సాయి.ఎండి.ఖాజా.గంజి రమేష్.జంగయ్య,యాదగిరి తదితరులు ఉన్నారు.

ఘనంగా శ్రీశ్రీశ్రీ గెల్వాలాంబ మాత బ్రహ్మోత్సవాలు...

పద్మక్రాంతి, ఆగస్టు 15, (కల్వకుర్తిప్రతినిధి):

వంగూరు మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ గెలవలాంబ మాత బ్రహ్మోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. వంగూరు మండల కేంద్రంలో కొలువుదీరిన శ్రీ శ్రీ గెల్వాలాంబ మాత దేవాలయం ఉంది. వంగూరులో అమ్మవారు కొలువు తీరడానికి కారణము పూర్వీకులు చెప్పిన చరిత్ర ఆధారంగా అమ్మవారి ఇక్కడ తెలియడానికి పూర్వము వంగూరు తాలూకాలో వేరే సంస్థానాదిశులు దండయాత్ర చేసి ఇక్కడి పశుసంపదలను, ధాన్యాలను దోచుకుని వెళ్ళిపోచుండగా ప్రజలంత గెలవలాంబ మాతకు పూజలు చేసి మా పశువులను, ధాన్యాలను మాకు తిరిగి ఇప్పించమని కోరగా అమ్మవారు తన అద్భుత శక్తితో ఆ పశువుల ఊపు రేకుల నల్లవి తెల్లవి గాను తెల్లవి నల్లవి గాను, బిల్ల కొమ్ములను పిల్ల కొమ్ముల గాను మార్చడంతో ఆ సంస్థానాదిశులు పశువులు సంపద మావి కావని వారు నిర్ధారించుకుని అక్కడే వదిలి వెళ్ళడం వెళ్లారని కథనం.దీంతో అమ్మవారిపై ఈ ప్రాంత ప్రజలకు ప్రగాఢ విశ్వాసము ఏర్పడింది ఆ రోజు నుండి నేటి వరకు శ్రావణ మాస బహుళ పంచమి రోజు ప్రతి సంవత్సరము అమ్మవారికి పూజలు బోనాలు ఊరేగింపు మరియు ఆలయం చుట్టూ బండ్ల ప్రదర్శనలు చేస్తారు.

పోతురాజుల విన్యాసాలు మరియు సంస్కృతి కార్యక్రమాలు నిర్వహకులు ఘనంగా నిర్వహించి,తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలతో జానపద ఆటపాటలతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

ఘనంగా మాడుగులలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు

మాడుగుల, ఆగస్టు 15 (పద్మక్రాంతి)

మండల కేంద్రం లో మాజీ కేంద్ర మంత్రివర్యులు సూదినిజైపాల్ రెడ్డి విగ్రహం వద్ద 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా రేవంత్ రెడ్డి మిత్రమండలి అధ్యక్షులు జింకల భాస్కర్ జెండా ఆవిష్కరించారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద, మండలంలోని అన్ని గ్రామాలలో జెండా ఆవిష్కరణ జరిపారు. కార్యక్రమంలో రేవంత్ రెడ్డి మిత్రమండలి నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాట్ల యాదయ్య గౌడ్ మాజీ సర్పంచ్,కొత్త పాండు గౌడ్ మాజీ ఎంపిటిసి,మూదేంటి దేవయ్య గౌడ్ మాజీ ఎంపిటిసి, సూదిని కోదండ వెంకట్ రెడ్డి,కురుమ శీను,మొక్తల కృష్ణయ్య గౌడ్,అన్నపాక విజయ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

యాచారం తాసిల్దార్ కార్యాలయం

యాచారం మండల పరిషత్ కార్యాలయం

యాచారం మండల నంది వనపర్తి గ్రామంలో

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

పద్మక్రాంతి, ఆగస్టు 15(యాచారం):



మండల పరిధిలోని మొండి గౌరెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాస ముత్యాల్ రెడ్డి,గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు ప్రైవేట్ పా-ఠశాలలకు దీటుగా ఉ ండాలనే సంకల్పం తో తన మానవత్వ దృక్పథం తో శుక్రవారం 70 మంది విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ ఇప్పించడం జరిగింది.నక్క శ్రీనివాస్ యాదవ్ స్కూలు గేటు ను ఏర్పాటు చేశారు. బోరిగ యాదయ్య స్కూల్ లో సిసి కెమెరాలు,పాఠశాల అభివృద్ధి కోసం ఎలిమినేటి తిరుమల్ రెడ్డి కట్టెల రాజు బీరువాను,కట్టెల రవి, కొంగరి విజయ్, కట్టెల రాజశేఖర్, కట్టెల శ్రీనివాస్ ,చెట్టిపల్లి రాజు, గడ్డమిది రాకేష్ ,పాఠశాల అభివృద్ధి కి కోసం విరాళాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు చాంద్, సుల్తానా, కళమ్మ, శ్రీలత, మంజుల, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



పద్మక్రాంతి, ఆగస్టు 15(ఇబ్రహీంపట్నం ప్రతినిధి):

ఇబ్రహీంపట్నం కేంద్రంలో సగర సంఘము ఆధ్వర్యంలో 79 వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్, నియోజవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ ఎన్ను గోవర్ధన్ రెడ్డి, సంఘం అధ్యక్షులు సూరంపల్లి వంశీకృష్ణ సాగర్, అధ్యక్షులు, సూదం మల్లేష్ సాగర్, సూరంపల్లి ప్రభాకర్ సాగర్, ముత్యాల సత్యనారాయణ సాగర్, ప్రధాన కార్యదర్శి ముత్యాల సాయికుమార్ సాగర్, కోశాధికారి సూరంపల్లి నవీన్ సాగర్, ఉపాధ్యక్షులు శ్రీనివాస సాగర్, రిక్కిం నరసింహ, కుని శెట్టి శేఖర్ సాగర్,సూ-రమోని సత్యనారాయణ సాగర్, ముత్యాల అశోక్ సాగర్,సూధం శ్రీనివాస్ సాగర్, సూరంపల్లి రాజు సాగర్, కూతురు శ్రీకాంత్ సాగర్, అందుగుల బాలరాజ్ సాగర్, మధు సాగర్, సూదం రవీంద్రసాగర్, సూరంపల్లి గణేష్ సాగర్, ముత్యాల మహేష్ సాగర్, కూనిశెట్టి మహేష్ సాగర్ తదితరులు పాల్గొన్నా.రు

ఆమనగల్ వస్త్ర సంఘం నూతన అధ్యక్షుడుగా అవ్వారి క్రిష్టయ్య.

పద్మక్రాంతి, ఆగస్టు 15, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/మిడ్జిల్ :

79 స్వాతంత్రం దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆమనగల్ వస్త్ర సంఘం అద్వర్యంలో పతాకావిష్కరణ వేడుకలు జరిగాయి. అనంతరం వస్త్ర సంఘం సమావేశమై నూతన అధ్యక్ష ఎన్నికలు జరిగాయి.వస్త్ర సంఘం అధ్యక్షుడుగా అవ్వారి క్రిష్టయ్య, ప్రధాన కార్యదర్శిగా దోర్నాల రాము, కోశాధికారిగా గోదా సతీష్, ఉపాధ్యక్షుడుగా చెరుకు సూర్యనారాయణ, కార్యదర్శిగా బిందు శేఖర్, కార్యవర్గ సభ్యులుగా రచ్చ వెంకటేష్, గోజే సురేష్, దాస శ్రీనివాస్, పశువుల సురేష్ లను ఎన్నుకున్నారు. ఈసమావేశంలో గంజి సత్యం, గుర్రం యోగేశ్వర్, నక్క శివ, ఎల్.వి ఆర్. రాము, భీమనపల్లి నరేష్, భావండ్ల తరుణ్, గాజుల వెంకటేష్, గోదా శ్రీనివాస్ ఉన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు అవారి కిష్టయ్య మాట్లాడుతూ.. వస్త్ర సంఘం అధ్యక్షుగా ఎన్నికైనందుకు సంఘం అభివృద్ధికి తోడ్పడుతానని తెలిపారు.

జడ్చర్లలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

పద్మక్రాంతి, ఆగస్టు 15, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్:

జడ్చర్లలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జడ్చర్ల మున్సిపాలిటీ కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద, వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత, బాదేపల్లి చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి, స్థానిక కౌన్సిలర్లు, అధికార ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్లో...

మహబూబ్ నగర్ నగరంలోని పోలీసు పరేడ్ మైదానంలో జరిగిన 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మహబూబ్ నగర్ ఎంపి డికె అరుణ, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులను ఎంపి, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ తో కలిసి సన్మానించారు. ప్రభుత్వ పాఠశాలల్లో, జూనియర్ కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రోత్సహంగా నగదును, మెమోటో ప్రదానం చేశారు. పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన జాతీయ భావాలు పెంపొందించే నృత్యాలు అతిధులను అలరించాయి . వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శకటాలను తిలకించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో పరేడ్ మైదానంలో ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, అనధికారులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో..

79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల

సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారి డి. జానకి, ఐపీఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, మనకు లభించిన స్వాతంత్ర్యం ఎంతోమంది మహనీయుల ప్రాణత్యాగ ఫలితమన్నారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్. బి. రత్నం, ఏర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డిఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీర్బ్ డీస్పీ రమణా రెడ్డి, ఏర్ డీస్పీ శ్రీనివాసులు, ఏఓ రుక్మిణి భాయి, వన్ టౌన్, టు టౌన్ ... మహబూబ్నగర్ రూరల్ సీఐలు, ఆ ర్ ఐ లు కృష్ణయ్య, రవి, నగేష్ మరియు ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, డిపిఓ, సిబ్బంది పాల్గొన్నారు.

జోగులాంబ గద్వాల డిఐజి కార్యాలయంలో..

79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జోన్-7జోగులాంబ డిఐజి కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో డిఐజి ఎల్.ఎస్. చౌహాన్, ఐపీఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు.

మిడ్జిల్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో

మిడ్జిల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఆవరణలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.... ఎగురుతున్నది మువ్వన్నెల కీర్తిపతాకం దేశ సమైక్యతకి అది తలమానికమన్నారు. ఈకార్యక్రమంలో కాలేజీల్ బృందం, రాజకీయ అఖిలపక్ష నాయకులు,విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా తహసిల్దార్ కార్యాలయం వద్ద స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు.

- త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి సలహాదారు, ప్రజావ్యవహారాలు వేం నరేందర్ రెడ్డి.
- ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు.

రంగారెడ్డి జిల్లా, ఆగస్టు 15, (పద్మక్రాంతి ప్రతినిధి):

రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కొంగరకలాన్ లో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. పండుగవాతావరణంలో పంద్రాగస్టు కార్యక్రమాలు కొనసాగాయి. జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్యమంత్రి సలహాదారు (ప్రజావ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన ఆయన పుర ప్రముఖులను,అధికార అనధికారులను కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. గ్రామాణాభివృద్ధి, అటవీ శాఖ, హౌసింగ్, సంక్షేమ శాఖలు, సివిల్ సప్లయ్, వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, అగ్నిమాపక, ఐసిడిసి శాఖలకు సంబంధించి శకటాలు తిలకించిన అనంతరం పరిశ్రమలు, గ్రామాణాభివృద్ధి, వ్యవసాయం, ఉద్యానవన, పౌరసరఫరాలు, విద్యుత్ శాఖలకు సంబంధించి ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన అనంతరం తిలకించారు. ఉత్తమ సేవలు అందించిన జిల్లా పౌర సంబంధాల అధికారి పి.సి. వెంకటేశం, కార్యాలయ సిబ్బంది అబ్దుల్ అజీజ్ (టైపిస్ట్),లియాకత్ అలీ (ఆఫీసు సబార్డినేట్), ఇతర జిల్లా అధికారులకు, ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. పదవ తరగతి, ఇంటర్లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. పంద్రాగస్టు వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశా-యి. ఎదనిండా దేశ భక్తిని నింపుకుని జాతీయ స్ఫూర్తి పెంపొందేలా ఆకట్టుకునే రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు అందుకున్నారు. కె.జి.బి.వి. స్కూల్ ఆమన్ గల్, మోడల్ స్కూల్ మహేశ్వరం, ఎ.వి.న్ ఇంటర్నేషనల్ స్కూల్, హయాత్ నగర్, జిల్లా పరిషత్ ఉన్నత పా-ఠశాల తుక్కుగూడ, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నాదర్ గుల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇబ్రహీంపట్నం విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా చిన్నారులను ముఖ్య అతిథితో పాటు అతిథులు, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

ఈవేడుకల్లో ఎమ్మెల్సీ ఏ.వి.ఎన్ రెడ్డి, శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, టీయూఎఫ్ఐడిసి ఛైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, మహేశ్వరం డిసిపి సునీతా రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి సంగీత, కలెక్టరేట్ ఏ.ఓ. సునీల్, ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

చిట్టెం నర్సిరెడ్డి ఆశయాలు కొనసాగిస్తాం.

పద్మక్రాంతి, ఆగస్టు 15, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :

నారాయణపేటలో జిల్లాలోని ధన్వాడలో మాజీ ఎమ్మెల్యే, ఎంపీ డీకే అరుణమ్మ తండ్రి చిట్టెం నర్సిరెడ్డి, సోదరుడు వెంకటేశ్వర్ రెడ్డి 21వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ముందుగా చిట్టెం నర్సిరెడ్డి విగ్రహానికి ఎంపీ డీకే. అరుణ, ఎమ్మెల్యే పర్ణికారెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

శ్రీ కృష్ణుడు మానవాళికి మార్గదర్శకం.

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డా.బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి.

పద్మక్రాంతి, ఆగస్టు 15, మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి:

విజయవంతమైన జీవితం కోసం ధర్మమార్గంలో శ్రీ కృష్ణుని అవతారం ఉదాహరణగా నిలుస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు.

ప్రేమ, స్నేహం, ధర్మం, శాంతి, సహనం, నాయకత్వం, ప్రకృతి ప్రేమ వంటి విలువల సమాహారమే శ్రీకృష్ణతత్వమనన్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

మిడ్జిల్ మండల కేంద్రంలో చిట్యాల ఇంద్రమ్మ గృహములో శ్రావణమాసం సందర్భంగా మిడ్జిల్ వ్యాపార సంఘం మహిళలు వరలక్ష్మి పూజలు చేశారు. (మిడ్జిల్)

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం.

మిడ్జిల్, పద్మక్రాంతి:

మండల పరిధిలోని వెలుగోముల గ్రామానికి చెందిన గడ్డం శేఖర్ (28) చికిత్స పొందుతూ మహబూబ్ నగర్ ప్రైవేట్ ఆస్పత్రిలో గురువారం రాత్రి మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి శుక్రవారం బిజెపి నాయకులతో రూ. 5000 ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందజేయించారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు చిర్ర శేఖర్ రెడ్డి, గడ్డం కృష్ణయ్య, చెన్నయ్య, దేవాలయ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, వీరాజీ, సత్యనారాయణ, జగన్, గడ్డం వెంకటయ్య, గడ్డం జంగయ్య, గడ్డం జంగిలయ్య పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట దేవస్థానంలో ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలు.

పద్మక్రాంతి, యాదగిరిగుట్ట:

యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వ్రత మండపంలో శ్రావణమాసం పురస్కరించుకొని శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలు ఉచితంగా నిర్వహించారు. వరలక్ష్మీ వ్రత పూజలు ముత్తైదులచే నిర్వహించారు. వరలక్ష్మీ వ్రతం చేపట్టిన వారికి విన్నవారికి కలిగే ప్రయోజనాలను గురించి తెలిపారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ, ఆశీర్వచనము, సామూహిక అన్నప్రసాద పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు స్థానికులు పాల్గొని తమ మొక్కులను తీర్చుకున్నారు. సాంప్రదాయం గా ఘనంగా ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రత పూజలు నిర్వహించినందుకు మహిళలు నిర్వాహకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిన రంగారెడ్డి బిఆర్ఎస్ నేతలు

హైదరాబాద్,ఆగస్ట్15(పద్మక్రాంతి):

రంగారెడ్డి జిల్లాలో బిఆర్ఎస్‌కు బిగ్ షాక్ తగిలింది. పార్టీకి చెందిన కీలక నేతతో పాటు- 250 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శు క్రవారం రాజేంద్ర నగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ నేతలు మూకుమ్మడిగా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసారు. బి ఆర్ ఎస్ పార్టి కీ చెందిన సంఘసేవకుడు సోమ శ్రీనివాస్ గుప్తా తో పాటు- సుమారు 250 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు- ఈ సందర్భంగా సోమ శ్రీనివాస్ గుప్తా అన్నారు.

శ్రీ చైతన్య భారతి హై స్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

పద్మక్రాంతి, ఆగస్టు15, మిడ్జిల్ :

మండల కేంద్రంలోని శ్రీ చైతన్య భారతి హై స్కూల్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ జాతీయ జెండాను ఆవిష్కరించి, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలతో కొనసాగాయి. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉత్తమ రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు.

- ప్రశంసా పత్రాన్ని అందుకున్న రంగారెడ్డి డీఎంహెచ్ఓ డా. వెంకటేశ్వరరావు.
- అభినందించిన, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి.

రంగారెడ్డి జిల్లా, ఆగస్టు 15 (పద్మక్రాంతి ప్రతినిధి):

2024-25 సంవత్సరానికి ప్రతిభావంతమైన సేవల ద్వారా విశిష్ట సేవలను గుర్తించి రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావుకు ఉత్తమ పుశంసా పత్రం లభించింది. శుక్రవారం జరిగిన పంద్రాగస్టు స్వాతంత్ర వేడుకల సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సన్మాన అభినందన సభా కార్యక్రమంలో ఉత్తమ ప్రశంసాపత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ తదితరుల చేతుల మీదుగా డిఎంహెచ్వో డాక్టర్ వెంకటేశ్వరరావు అందుకున్నారు. వైద్య ఆరోగ్యశాఖలో మెరుగైన సేవలు అందించిన నేపథ్యంలో ఆయన సేవలను ప్రభుత్వం గుర్తించింది. ఈసందర్భంగా వైద్యశాఖలో ఉన్నతాధికారులకు, తన తోటి సిబ్బందికి తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఆలేరులో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు.

- ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య .

పద్మక్రాంతి, యాదగిరిగుట్ట:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పలు చోట్ల జాతీయ జెండాను ఆవిష్కరించారు..యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. యాదగిరిగుట్ట పట్టణంలో వడ్డే ఓబన్న సంఘం ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఆలేరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, ఆలేరు మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణలు చేశారు.

ఎంతో మంది ప్రాణ త్యాగాల వల్లనే స్వాతంత్ర్యం వచ్చింది.

- రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపిఎస్.
- అంబర్పేట హెడ్ క్వార్టర్ లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన సిపి.

రంగారెడ్డి జిల్లా ఆగస్టు 15 (పద్మక్రాంతి ప్రతినిధి):

భారతదేశానికి స్వాతంత్రం రావడానికి ఎందరో మంది మహనీయుల ప్రాణత్యాగమని రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపిఎస్ గుర్తు చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అంబర్పేట హెడ్ క్వార్టర్ లో 79వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపిఎస్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశ ప్రజలకు రక్షణగా పోలీసులు నిలుస్తున్నారని వారి త్యాగాలు మరువలేనివి అని అన్నారు. ప్రజలకు నిజమైన స్వాతంత్రం అందించే దిశగా పోలీసులు కృషి చేయాలి అని కోరారు. గత సంవత్సరం సాధించిన లక్ష్యాలను నెమరు వే- సుకుంటూ మరింత బాధ్యతాయుతంగా సేవలు అందించే విధంగా ముందుకు సాగుదామని గుర్తు చేశారు.

తెలంగాణ రాష్ట్ర పోలీసు సిబ్బంది దేశానికే గర్వకారణంగా ఉంటూ అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్న సందర్భాన్ని గుర్తుచేశారు. సిబ్బంది అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసా- రు. ఈకార్యక్రమంలో డిసిపి ఎల్బి నగర్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, ఎస్వోటి డీసీపీ రమణ రెడ్డి, ట్రాఫిక్ ట్రాఫిక్ డీసీపీ 1 మనోహర్, ట్రాఫిక్ డీసీపీ 2 శ్రీనివాసులు, వుమెన్ సేఫ్టీ డీసీపీ ఉషా రాణి, డీసీపీ సైబర్ క్రైమ్ నాగలక్ష్మి, డీసీపీ హెడ్ క్వార్టర్ శ్యాంసుందర్, అడిషనల్ డీసీపీలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

మెదక్ జిల్లాలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి జి.వివేక్ వెంకటస్వామి.

పద్మక్రాంతి,ఆగస్టు 15 (మెదక్ జిల్లా ప్రతినిధి):

తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనే ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు సీఎం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సర్కార్ కృషి చేస్తున్నారని ఇంచార్జి మంత్రి జి.వివేక్ వెంకట స్వామి అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై జండవిష్కరణ చేసిన అనంతరం మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి, ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శ వంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించారన్నారు. మెదక్ జిల్లాలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల సమాచారం మీముందు ఉంచుతున్నానని మంత్రి వివరించారు. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ద్వారా మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 3 కోట్ల 02 లక్షల సార్లు మహిళలు ఈ ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో, నేరాలు నిరోధించడంలో, రహదారుల ప్రమాదాల నివారణలో,మత్తు పదార్థాల సైబర్ నేరాల నియంత్రణ కొరకు కృషి చేస్తున్న పోలీస్ యంత్రాంగానికి నా కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి విజయవంతం చేస్తున్న అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. జిల్లాను అన్ని రంగాలలో మొదటి స్థానంలో నిలుపుటలో ప్రజలు, ఉద్యోగులు, ప్రతి ఒక్కరు పనిచేయాలనీ విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత చదువుల కోసం అమెరికాకు కవిత తనయుడు

- ఫామ్‌హౌజ్‌కు వెళ్లి తండ్రి ఆశీర్వాదం తీసుకున్న కవిత
- కెసిఆర్ పిలుపుతో ఫామ్‌హౌజ్‌కు వెళ్లిన పలువురు నేతలు

గజ్వేల్,ఆగస్ట15(పద్మక్రాంతి):

తన కొడుకు ఉన్నత చదువుల కోసం అమెరికా వెళుతున్న సందర్భంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత తన తండ్రి, బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ మేరకు కుటుంబసభ్యులతో కలిసి శుక్రవారం నాడు ఎర్రవల్లి ఫామ్ హౌస్‌కు చేరుకున్నారు. కవిత చిన్న కుమారుడు ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లనున్నారు. ఈ నేపథ్యంలో అతడికి తన తల్లిదండ్రుల ఆశీర్వాదం ఇప్పించేందుకు కవిత అత్తింటివారితో కలిసి ఫామ్ హౌస్‌కు చేరుకున్నారు. ఆదివారం తెల్లవారుజామున తన కుమారుడితో కలిసి.. కవిత అమెరికాకు బయలుదేరి వెళ్లనున్నారు. 15 రోజులపాటు- కవిత అమెరికాలో ఉండనున్నారు. కుమారుడిని అమెరికా యూనివర్శిటీ-లో జాయిన్ చేసి.. కొన్ని రోజులు ఆమె అక్కడే ఉండి.. అనంతరం హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. ఇప్పటికే కవిత పెద్ద కుమారుడు అమెరికాలో ఉన్నత విద్యను పూర్తి చేసుకున్న సంగతి తెలిసిందే. ఇక తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్న తర్వాత.. కవిత తన కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ బయలుదేరి వెళ్లనున్నారు.

మరోవైపు మాజీ సీఎం కేసీఆర్ పార్టీలోని కీలక నేతలను ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు రావాలని ఆదేశించారు. దీంతో కేటీ-ఆర్, హరీష్ రావులతోపాటు- పలువురు కీలక నేతలు ఇప్పటికే ఎర్రవల్లికి పయనమయ్యారు. మరికొద్ది రోజుల్లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికల అంశంపై చర్చించనున్నారు. ఈ ఎన్నికల్లో గెలుపు కోసం పార్టీ నేతలతో కేసీఆర్ సమావేశం కానున్నట్లు- తెలుస్తోంది. అలాగే అసెంబ్లీ సమావేశాలు, కాళేశ్వరం ప్రాజెక్ట రిపోర్ట్ తదితర అంశాలపై చర్చించే అవకాశమున్నట్లు- సమాచారం.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

వెంకీ, త్రివిక్రమ్ కాంబో

పూజా కార్యక్రమాలతో ప్రారంభం

'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో బ్లాక్ బస్టర్ అందుకున్న నటుడు విక్టరీ వెంకటేశ్ చాలా రోజుల తర్వాత తన అప్‌కమింగ్ ప్రాజెక్ట్ గురించి అప్‌డేట్‌ని ఇచ్చాడు. తన తదుపరి చిత్రం దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో చేయబోతున్నట్లు- ప్రకటించాడు. ఇండిపెండెన్స్ డే కానుకగా.. ఈ ప్రాజెక్ట్ పూజ కార్యక్రామాలు పూర్తి చేసుకుంది. వెంకటేశ్ సోదరుడు సురేష్ బాబు ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేశాడు. ఈ చిత్రాన్ని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ నిర్మించనున్నట్లు- తెలుస్తోంది. వెంకీ 77 అనే వర్కింగ్ -టైటిల్‌తో రాబోతున్న ఈ ప్రాజెక్ట్ త్వరలోనే షూటింగ్‌ను మొదలుపెట్టబోతుండగా ప్రాజెక్ట్‌కి సంబంధించి మరిన్ని వివరాలు త్వరలోనే వెల్లడించనున్నట్లు- చిత్రబృందం తెలిపింది. వెంకటేశ్ నటించిన నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి చిత్రాలకు త్రివిక్రమ్ మాటలు రాశారు. దర్శకుడయ్యాక ఆయన వెంకీతో సినిమా చేస్తారని అందరూ భావించారు. కానీ ఎందుకో ఆ కాంబినేషన్ సెట్ కాలేదు. అయితే.. ఎట్టకేలకు వెంకీ, త్రివిక్రమ్‌ల కాంబినేషన్ సెట్ అవ్వడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు.

కూలీకి మిశ్రమ స్పందన

లోకేశ్ తదుపరి ప్రాజెక్టులపై తీవ్ర ప్రభావం

రజినీకాంత్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన పాన్ ఇండియా మూవీ కూలీ, భారీ అంచనాల మధ్య ఆగస్టు 14న రిలీజ్ కాగా, ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందన వచ్చింది. క్రిటిక్స్, ఆడియన్స్ అభిప్రాయం ప్రకారం, 'లియో' కంటే కూడా వీక్ మూవీగా 'కూలీ' నిలిచింది. సినిమాకు సంబంధించిన కథ, స్క్రీన్‌ప్లే, ఎమోషనల్ కంటెంట్ లోపించడం వల్ల సినిమాలో లోకేశ్ మార్క్ కనిపించలేదని సినీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. 'కూలీ' చూసిన అనేక మంది అభిమానులు, నెటిజన్లు ఇది నిజంగానే లోకేశ్ కనగరాజే దర్శకత్వం వహించిన సినిమానా? అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. వరుస హిట్లతో దూసుకెళ్లిన లోకేశ్‌కు, ఈ సినిమా మొదటి పెద్ద ఫ్లాప్ అయ్యిందని అనలిస్టులు పేర్కొంటున్నారు. కూలీ' విడుదలకు ముందు ప్రభాస్, రామ్ చరణ్ వంటి స్టార్ హీరోలు లోకేశ్ కనగరాజ్‌తో సినిమా చేయాలనే ఆసక్తి చూపించారు. ప్రభాస్‌తో 'ఖైదీ 2' తర్వాత సినిమా ఉంటుందని జోరుగా ప్రచారం జరిగింది. అలాగే, 'పెద్ది' తర్వాత రామ్ చరణ్ కూడా లోకేశ్ సినిమాటిక్ యూనివర్స్ లో ఓ సినిమా చేయనున్నట్టు- టాక్ వినిపించింది. కానీ 'కూలీ' ఫలితం వెలుగు చూడగానే ఈ ప్రాజెక్టులపై సస్పెన్స్ నెలకొంది. ఫామ్‌లో లేని దర్శకుడితో సినిమాలు చేసి రిస్క్ చేయకూడదనే ఆలోచనతో ఇద్దరూ వెనకడుగు వేసినట్టు ఇండస్ట్రీ టాక్. ఫలితాలతో సంబంధం లేకుండా లోకేశ్ కనగరాజ్ తన నెక్స్ట్ ప్రాజెక్ట్ 'ఖైదీ 2' ను త్వరలో సెట్స్ పైకి తీసుకెళ్లనున్నాడు. కార్తీ హీరోగా రూపొందే ఈ సీక్వెల్‌పై మంచి అంచనాలున్నాయి. కానీ 'కూలీ' ఫలితంతో అది ఎలా రూపుదిద్దుకుంటుందో చూడాలి.

కూలీని డామినేట్ చేస్తున్న వార్

రెండు బిగెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ సినిమాలైన వార 2, కూలీ సినిమాలు భారీ అంచనాలు మధ్య థియేటర్స్ లో అడుగుపెట్టాయి. కానీ రెండు ఒక రకమైన టాక్ తెచుకున్నాయి. రెండు సినిమాలలో కథ, కథనాలు ఆశించిన మేర లేవు. కూలీ ప్యూర్ మాస్ యాక్షన్ సినిమాగా తెరకెక్కగా వార్ 2 స్పై యాక్షన్ సినిమాగా తెరకెక్కింది. అయితే ఈ రెండు సినిమాలకు నెగిటివ్ టాక్ అంతగా పనిచేయలేదని చెప్పాలి. ఉదయం ఆటలు నెగిటివ్ టాక్ తెచ్చుకున్నా కూడా ఫస్ట్, సెకండ్ షోలు హౌస్ ఫుల్ బోర్డ్స్ పెట్టాయి రెండు సినిమాలు. తోలి రోజు సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన కూలీ డామినేషన్ చూపించింది. బుక్ మై షో లో గంటకు 34 వేల టికెట్స్ తో దూసుకెళ్ళింది. అలాగే వార్ 2 కు 32 వేలకు పైగా బుకింగ్స్ తో జోరు చూపించింది. అయితే సెకండ్ షోస్ నుండి వార్ 2 లీడ్ తీసుకుంది. నేడు రెండవ రోజు వార్ 2 గంటకు 62.44 వేల టికెట్స్ తో సెన్సేషన్ క్రియేట్ చేసింది. కూలీ 39.47 వేల బుకింగ్స్ తో డే 2 ని సాలిడ్ గా స్టార్ట్ చేసింది. మొదటి రోజు ఎన్టీఆర్ సినిమాను రజిని సినిమా డామినేట్ చేయగా రెండవ రోజు రజనీ సినిమాను ఎన్టీఆర్ సినిమా పూర్తిగా డామినేట్ చేసింది. అయితే మేజర్ కాంట్రిబ్యూషన్ హిందీ లాంగ్వేజ్ నుండి ఉండడం గమనార్హం. నేడు ఇండిపెండ్స్ డే పబ్లిక్ హాలిడే కావడంతో రెండు సినిమాలను చూసేందుకు ఆడియెన్స్ థియేటర్స్ కు క్యూ కడుతున్నారు. రాబోయే రెండు రోజులు కూడా వీకెండ్ కావడం రెండు సినిమాలకు కాస్త అడ్వాంటేజ్.

బిపాసాపై గతంలో చేసిన వ్యాఖ్యలు వైరల్

మృణాల్ ఠాకూర్ ఈ మధ్య వరుస కాంట్రవర్సీల్లో ఇరుక్కుంటోంది. మొన్ననే ధనుష్ తో డేటింగ్ అంటూ వార్తల్లోకి ఎక్కింది. అది నిజం కాదంటూ ఎట్టకేలకు క్లారిటీ- ఇచ్చింది. ఇప్పుడు ఆమె పాత వీడియోపై తెగ కాంట్రవర్సీ నడుస్తోంది. దానిపై తాజాగా క్షమాపణలు చెప్పింది. గతంలో బిపాసా బసు మీద చేసిన పాత వీడియో వైరల్ కావడంతో మృణాల్ పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. దాంతో ఇన్ స్టాలో పోస్టు పెట్టింది మృణాల్. తాను 19 ఏళ్ల వయసులో అలా మాట్లాడానని.. అప్పుడు తెలివి తక్కువగా మాట్లాడినట్టు- ఒప్పుకుంది. అప్పుడు నాకు పెద్దగా తెలియదు. అసలైన అందం అంటే ఏంటో ఇప్పుడే నాకు తెలుస్తోంది. అది చాలా విలువైంది. మనసుతో చూసే దాంట్లోనే అందం ఉంటుంది. కంటితో కాదు. అప్పుడు తప్పుగా మాట్లాడాను అని నాకు ఇప్పుడు అర్థం అవుతోంది. అది ఇంత పెద్ద ఇష్యూ అవుతుందని అనుకోలేదు అంటూ క్షమాపణలు చెప్పింది మృణాల్. అసలు విషయం ఏంటంటే.. మృణాల్ 19 ఏళ్ల వయస-ులో ఓ ఇంటర్వ్యూలో బిపాసా బసుపై సె-టైర్లు వేసింది. బిపాసా బసు కంటే తానే అందంగా ఉంటానని చెప్పింది. బిపాసా కండలు తిరిగిన మగవారిలాగా ఉంటు-ందని.. ఆమె కంటే తాను బెటర్ అంటూ చెప్పింది. ఈ వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగింది. బాలీవుడ్ సెలబ్రిటీ-లు మృణాల్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బిపాసా కూడా ఫైర్ అయింది. దెబ్బకు మృణాల్ దిగొచ్చి సారీ చెప్పింది.

హరిహర వీరమల్లుకు నష్టాల దెబ్బ

- **జీఎస్టీ కోసం బయ్యర్ల ఆందోళన**

పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో నటించిన హరిహర వీరమల్లు చిత్రం బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌ను అందుకున్న విషయం తెలిసిందే. రూ.250 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రానికి దాదాపు రూ.100 కోట్ల నష్టం వచ్చినట్లు తెలుస్తుంది. అయితే ఈ సినిమాకు వచ్చిన నష్టాలను పక్కనబెడితే ఈ మూవీ ఇంకా బ్రేక్ ఈవెన్ కాలేకపోయింది అనే విషయం ప్రస్తుతం బయ్యర్లలో ఆందోళన కలిగిస్తుంది. దీంతో ఈ సినిమా బ్రేక్-ఈవెన్ అవ్వకపోతే, జీఎస్టీని ఎవరు భరిస్తారు అనే చర్చ ఇప్పుడు టాలీవుడ్ లో మొదలైంది.

విడుదలకు ముందు రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి హరిహర వీరమల్లు దాదాపు రూ. 100 కోట్ల బిజినెస్‌ని జరిపినట్లు- సమాచారం. అయితే ఈ రూ.100 కోట్లకి జీఎస్టీ కింద సుమారు రూ. 18 కోట్లు- చెల్లించాల్సి ఉంటుంది. సినిమా విడుదలై హిట్ అయితే పెద్దగా ఈ విషయాన్ని ఎవరు పట్టించుకోరు. కానీ ఫ్లాప్ అయితే బయ్యర్లతో పాటు- నిర్మాతలలో కూడా ఈ విషయంపై ఆందోళన ఉంటుంది. ఇక ట్రేడ్ వర్గాల ప్రకారం..

సినిమా బ్రేక్-ఈవెన్ అవ్వకపోతే, జీఎస్టీని నిర్మాతే భరించాల్సి ఉంటుంది. దీంతో ఈ విషయంపై బయ్యర్లు నిర్మాతలు కలవడానికి ప్రయత్నిస్తున్నట్లు- తెలుస్తుంది. ఈ సినిమా విడుదలకు ముందు కూడా ఎటు-వంటి బజ్ లేకపోవడంతో పవన్ కళ్యాణ్ వ్యక్తిగతంగా చొరవ తీసుకుని ప్రమోషన్స్‌లో పాల్గొనమే కాకుండా ఇచ్చిన రెమ్యూనరేషన్‌లో కొంచెం వెనక్కి ఇచ్చినట్లు- వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. అయినా కూడా ఈ సినిమా అనుకున్న స్థాయిలో వసూళ్లను రాబట్టలేదు. ఇలాంటి పరిస్థితుల్లో జీఎస్టీ భారం కూడా నిర్మాతపై పడితే అది ఇంకా కష్టంగా మారే అవకాశం ఉన్నట్లు- తెలుస్తుంది. ఇప్పటికే హరిహర వీరమల్లు డిజాస్టర్‌తో సగం కుంగిపోయిన నిర్మాత రత్నం జీఎస్టీ విషయంలో ఎలా స్పందిస్తాడు అనేది ఆసక్తికరంగా మారింది.

ఓటిటిలోకి వచ్చేస్తున్న సార్ మేడమ్

విజయ్ సేతుపతి, నిత్యా మేనన్ నటించిన తాజా చిత్రం 'తలైవా తలైవి'. దీన్ని తెలుగులో 'సార్ మేడమ్' పేరుతో విడుదల చేశా-రు. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ కథ.. ఇప్పుడు ఓటీటీలో వినోదం పంచేందుకు సిద్ధమైంది. అమెజాన్ ప్రైమ్ వేదికగా ఆగస్టు 22 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణ సంస్థ ఓ పోస్టర్‌ను పంచుకుంది. పాండిరాజ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో యోగిబాబు, రోషిని హరిప్రియన్ తదితరులు నటించారు. కథేంటంటే.. ఆకాశవీరయ్య (విజయ్ సేతుపతి) చేయి తిరిగిన పరోటా మాస్టర్. సొంత ఊళ్లోనే కుటుంబంతో కలిసి హోటల్ నడుపుతూ జీవనం సాగిస్తుంటాడు. వీరయ్య కోసం పక్క ఊళ్లో ఒక సంబంధం చూస్తారు. ఆ అమ్మాయి పేరు రాణి (నిత్యా మేనన్). పెళ్లి చూపుల్లోనే ఆమెపై మనసు పారేసుకుంటాడు. తొలుత వీళ్ల పెళ్లికి ఇరు కుటుంబాలు అంగీకరించినా.. ఆ తర్వాత వాళ్ల కుటుంబ నేపథ్యాల గురించి నిజం తెలిసి ఆ సంబంధం వద్దనుకుంటారు. కానీ, అప్పటికే పీకల్లోతు ప్రేమలో మునిగిపోయిన వీరయ్య, రాణి పెద్ద వాళ్లను కాదని పారిపోయి పెళ్లి చేసుకుంటారు. కొత్తలో వాళ్ల వైవాహిక జీవితం సాఫీగానే సాగినా.. ఆ తర్వాత నుంచి గొడవలు మొదలవుతాయి. అవి ఓ దశ దాటాక చినికి చినికి గాలి వానలా మారి.. ఇరు కుటుంబాల గొడవగా మారుతుంది. దీంతో ఆకాశవీరయ్య - రాణి విడాకులు తీసుకునేందుకు సిద్ధపడతారు. మరి ఆ తర్వాత ఏమైంది? అసలు నాయకానాయికల దాంపత్య జీవితంలో గొడవలకు కారణమేంటి? వారిద్దరూ తిరిగి ఒక్కటయ్యారా అన్నది చిత్ర కథ.

Printed, Published and Owned by Ganji. Venkatesh, Printed At Nandini Printers H.NO . 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 And Published From H.NO. 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 Telangana State. Editor Ganji Venkatesh
RNI NO: TELTEL /2022/85167, Phone NO 9705347284, Email ID:Padmakranthi2022@gmail.com.